
ఆంధ్రజ్యోతి



కర్నూలు
జిల్లా వార్తలు
5
శనివారం 14 జూన్ 2025

అండగా నిలిచిన చంద్రబాబు



మద్దికెర మండలంలోని హంపా గ్రామానికి చెందిన బోయ రంగముని, సులోచన దంపతులకు సునంద, అంకిత, కార్తిక్ ముగ్గురు సంతానం. ఆరు నెలల క్రితం తండ్రి రంగముని అకాల మరణం చెందడంతో ఆ కుటుంబంలో జీవనం అర్థం కాని పరిస్థితి నెలకొంది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కుటుంబంలో ఎంత మంది చదివితే.. అంతమందికీ రూ.15వేలు ఇస్తామని చెప్పడంతో గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో తల్లి సులోచన కుమారుడు కార్తిక్ (3వ తరగతి) అంకిత (6వ తరగతి), సునంద (8వ తరగతి)లో చేర్పించారు. శుక్రవారం తల్లికి వందనం పథకం కింద ఆ కుటుంబానికి రూ.39వేలు జమ కావడంతో ఆనందం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయడుకు రుణపడి ఉంటామని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

● మద్దికెర (ఆంధ్రజ్యోతి)

ఉదయం 9 గంటలకు రూ.39వేలు..!




ఆదోని పట్టణం అరుణ్‌జ్యోతి నగర్‌కు చెందిన ఈరమ్మ ఎప్పటిలాగే ఇంటి పనులు చేసుకుంటుండగా సెల్‌ఫోన్‌కు ఏదో మెసేజ్ వచ్చి చూసింది. చూస్తే ఇంకేముందు రూ.39 వేలు బ్యాంకు ఖాతాలో జమ అయినట్లు చూపించింది. అప్పటికీ నమ్మలేకపోయిన ఆమె ఆరో తరగతి చదువుతున్న తన కుమార్తె సాక్షికి సెల్ మెసేజ్ చూపించింది. 'అమ్మా.. గవర్నమెంట్ వాళ్లు మనకు తల్లికి వందనం డబ్బులు వేశారమ్మా...' అంటూ రెట్టించిన ఆనందంతో ఆ చిన్నారి చెప్పగానే ఇంటిల్లిపాది సంతోషంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా ఆమె ఆనందం ఆమె మాటల్లోనే.. 'నా భర్త బీమా మార్కెట్ యార్డ్‌లో హమాలీగా పని చేస్తున్నారు. మాకు ఐదుగురు సంతానం. వారిలో ముగ్గురు పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. మరో ఇద్దరు చిన్నపిల్లలు. మొదటి అమ్మాయి సాక్షి ఆరో తరగతి, స్రవంతి నాలుగో తరగతి, సిరివెన్నెల మూడో తరగతి దగ్గరలోని బార్‌పేట్ పురపాలక పాఠశాలలో చదువుతున్నారు. గత ప్రభుత్వంలో మా పెద్దమ్మాయికి మాత్రమే అమ్మఒడి వచ్చింది. చంద్రబాబు సార్ వచ్చినాక ముగ్గురు పిల్లలకు తల్లికి వందనం కింద రూ.39వేలు బ్యాంకులో వేశారు. తల్లికి వందనం పథకం మాలాంటి పేదలకు వరం. ఆ డబ్బును బిడ్డల కోసమే ఖర్చు చేస్తాం. చంద్రబాబు సార్‌కు రుణపడి ఉంటా..'

- ఆదోని అగ్రికల్చర్ (ఆంధ్రజ్యోతి)

చంద్రన్నకు వందనం





కర్నూలు, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): పేదింట సంబరం.. ఏడాదిగా ఎదురు చూసిన 'తల్లికి వందనం' డబ్బు తల్లుల ఖాతాలో జమ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చినట్లు ఒకరికే కాదు.. ఇంట్లో ఎందరు పిల్లలున్నా అందరికీ వర్తింప చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి 'సూపర్ సిక్స్' వరాల్లో కీలకమైన 'తల్లికి వందనం పథకం' అమలు చేశారు. 2024 జూన్ 12న సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. ఏడాది సంబరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా విద్యార్థుల తల్లులకు శుభవార్త చెప్పారు. శుక్రవారం తల్లుల బ్యాంక్ ఖాతాల్లో రూ.13 వేలు, రూ.26 వేలు, రూ.39 వేలు.. ఇలా ప్రభుత్వం జమ చేసినట్లు బ్యాంక్ పంపిన సంక్షిప్త సమాచారం (మెసేజ్) చూసిన తల్లిదండ్రుల ఆనందాలు.. సంతోషాలకు అవధులు లేవు. 'మా ఇంటి పెద్దన్న చంద్రన్న మాకు డబ్బులు పంపించి మా పిల్లల చదువుకు కొండంత అండగా నిలిచారు' అంటూ సంబరాలు చేసుకున్నారు. చంద్రబాబు చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేశారు. స్వీట్లు పంచుకున్నారు. జిల్లాలో 3,67,614 మంది అర్హులైన విద్యార్థుల తల్లులు 2,16,181 ఖాతాల్లో రూ.477.90 కోట్లు జమ చేశారు.

- పేదల ఇంట 'తల్లికి వందనం'
- తల్లుల ఖాతాల్లో నగదు జమ
- ఎంతమంది పిల్లలున్నా అందరికీ వర్తింపు
- 2,16,181 తల్లుల ఖాతాలో రూ.477.90 కోట్లు

● 'అమ్మ'కు రూ.477.90 కోట్లు.. బడులకు రూ.73.52 కోట్లు

జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు ప్రకారం 'తల్లికి వందనం పథకానికి' 3,67,614 మంది విద్యార్థులు అర్హులుగా, 2,16,181 మంది తల్లులను గుర్తించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్‌లో భాగంగా తల్లికి వందనం కింద ఎందరు విద్యార్థులు ఉంటే అందరికీ ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున తల్లుల ఖాతాలో జమ చేస్తామని నాడు స్పష్టమైన హామీ ఇచ్చారు. అందులో భాగంగానే ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ ఈ పథకం వర్తింపజేశారు. ఒక్కో విద్యార్థికి రూ.15 వేలు కేటాయిస్తే.. అందులో రూ.13 వేలు తల్లి ఖాతాలో రూ.2 వేలు పాఠశాల నిర్వహణ కోసం సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల పేరెంట్స్ కమిటీ ఖాతాలో జమ చేయబోతున్నారు. 3,67,614 మంది విద్యార్థులకు రూ.477.90 కోట్లు 2,16,181 మంది తల్లుల ఖాతాలో జమ చేశారు. అందులో 20,806 మంది తల్లులు ముగ్గురు, అంతకంటే ఎక్కువ పిల్లలు కలిగిన వారు ఉన్నారు. రాష్ట్రంలోనే అగ్రస్థానం ఇది. వారి ఖాతాలో ఒక్కటే దాదాపు రూ.85-90 కోట్లు జమ అయి ఉంటాయని అధికారులు అంటున్నారు. అలాగే పాఠశాలల నిర్వహణ కోసం కేటాయించిన రూ.73.52 కోట్లు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి ఖాతాలో జమ చేయబోతున్నారు. ఈ డబ్బుతో బడిలో ఆయాలు, మరుగుదొడ్డు శుభ్రం చేసేవాళ్లకే జీతాలు, ఇతర అత్యవసర పనులకు ఖర్చు చేస్తారని విద్యాశాఖ అధికారులు తెలిపారు.



దేవనకొండలో చంద్రబాబు చిత్రపటానికి కుమార్తెలతో కలసి క్షీరాభిషేకం చేస్తున్న తల్లి షకీనాబీ

సచివాలయాల్లో ఫిర్యాదు చేయవచ్చు
- శామ్యూల్ పాల్, డీఈవో

ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అర్హులైన విద్యార్థుల అందరికీ తల్లికి వందనం డబ్బు తల్లుల ఖాతాలో జమ చేస్తున్నారు. అర్హత ఉండి ఏ విద్యార్థికైనా తల్లికి వందనం డబ్బు రాకపోయినా, అనర్హులుగా తిరస్కరించినా సంబంధిత వార్డు, గ్రామ సచివాయాల్లో ఫిర్యాదు చేయాలి. ఆధార్ కార్డు సహా అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుంది. జిల్లాలో ముగ్గురు అంతకంటే ఎక్కువ విద్యార్థులు కలిగిన తల్లులు 20,806 మంది ఉన్నారు. మండల విద్యా అధికారుల ద్వారా 75శాతానికి పైగా వెరిఫికేషన్ చేయించాం. అర్హత కలిగిన ప్రతి ఒక్క విద్యార్థి తల్లి ఖాతాలో తల్లికి వందనం డబ్బు జమ చేయాలని ప్రభుత్వం లక్ష్యం.



వెల్దుర్తి మండలం బొమ్మిరెడ్డిపల్లిలో చంద్రబాబు ఫొటోకు చిన్నారులు, తల్లిదండ్రుల క్షీరాభిషేకం

నేడు యోగా ప్రదర్శనలు

కర్నూలు కలెక్టరేట్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా గుర్తించిన అన్ని వేదికలపై శనివారం యోగా ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం యోగాంధ్ర నిర్వహణపై నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 7 గంటలకు జిల్లా వ్యాప్తంగా 6,149 వేదికలపై యోగా ప్రదర్శనలు నిర్వహించాలని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇంత వరకు యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు 10,91,993 మంది తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. టెలి కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవోలు భరత్ నాయక్, సందీప్ కుమార్, జడ్పీ సీఈవో నాసరరెడ్డి పాల్గొన్నారు.

కదిలిన యంత్రాంగం

- వ్యవసాయ శాఖలో నిధుల స్వాహాపై విచారణ
- బోగస్ కంపెనీ పేరుతో దారి మళ్లిన రూ.97.55 లక్షలు
- ఐదుగురికి మెమోలు జారీ

కర్నూలు అగ్రికల్చర్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లాలో వ్యవసాయ శాఖలో తొమ్మిదేళ్ల క్రితం జరిగిన నిధుల స్వాహాపై రాష్ట్ర అధికార యంత్రాంగం కదిలింది. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన జిల్లాలోని అధికారులతో పాటు నిధుల స్వాహాకు పాల్పడిన ఒక ఉద్యోగికి ఉద్యోగాల నుంచి ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వాలంటూ ప్రస్తుతం వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు నోటీసులు జారీ చేశారు. 2016 డిసెంబరు నుంచి 2019 ఫిబ్రవరి వరకు జాతీయ ఆహార భద్రతా మిషన్ నిధుల స్వాహాకు పాల్పడిన ఒక ఉద్యోగితో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన జిల్లా అధికారులకు ఉన్న పాత్రపై విచారణ కొనసాగింది. ఇందులో భాగంగా పోలీసు కేసు కూడా నమోదైంది.

అప్పట్లోనే జిల్లా జేడీ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ రాజేష్ తన భార్య పేరుతో బోగస్ కంపెనీని ఏర్పాటు చేసుకుని రూ.97.55 లక్షలు స్వాహా చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. స్వాతీ ఏజెన్సీస్, స్వాతి అగ్రోస్ ఇండస్ట్రీస్, స్వాతి ఫైవ్ ప్రైవేటు లిమిటెడ్ పేర్లతో బోగస్ కంపెనీలను సృష్టించి నిధులను సంబంధిత ఉద్యోగి నిధులను స్వాహా చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ స్వాహాలో ప్రధాన నిందితుడు జూనియర్ అసిస్టెంట్ రాజేష్‌తో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన అప్పటి జేడీలు ఉమామహేశ్వరమ్మ (ప్రస్తుతం అనంతపురం జిల్లా వ్యవసాయాధికారి), ఠాగూర్ నాయక్ ప్రస్తుతం రిటైర్డు అయ్యారు. ఏడీఏ గిరీష్ మండల వ్యవసాయాధికారి ఏవో అశోక్‌కుమార్‌రెడ్డి బాధ్యులుగా ఉన్నట్లు నిగ్గు తేల్చారు. ఈ ఐదుగురిని ఉద్యోగాల నుంచి ఎందుకు తొలగించరాదో తెలపాలని వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్ తాజాగా నోటీసులు జారీ చేయడంతో వ్యవసాయ శాఖలో కలకలం రేపుతోంది.

ఈ కుంభకోణానికి సంబంధించి అసలు దోషి రాజేష్ ఆయన భార్య పేరు మీద ఉన్న రూ.1.54 కోట్లు విలువ చేసే ఆస్తులను 2019 సెప్టెంబరు 13న అటాచ్ చేస్తూ గత ప్రభుత్వంలోనే జీవో జారీ చేసింది. జీవో జారీ చేయడం తప్ప వైసీపీ ప్రభుత్వం వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా తెర వెనుక కొంత మంది పెద్దలు ఉన్నతాధికారులపై ఒత్తిడి తెచ్చారు. అప్పటి కలెక్టర్ కూడా జేసీ మణిమాల ఆధ్వర్యంలో నలుగురు సభ్యులతో కలిసి కమిటిని ఏర్పాటుచేసి విచారణ చేశారు. ఉన్నతాధికారులను తప్పించేందుకు కేవలం ఒకే వ్యక్తిపై ఈ కుంభకోణం బాధ్యులుగా తేల్చేశారు. తాజాగా ఈ కుంభకోణంలో నిధులను స్వాహా చేసిన రాజేష్‌తో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు జేడీలు, ఏడీఏ, మండల వ్యవసాయాధికారులపై కూడా బాధ్యత మోపి ఉద్యోగాల నుంచి ఎందుకు తొలగించకూడదో ప్రిన్సిపల్ సెక్రటరీ మెమోలు జారీ చేశారు.

5 రోజుల పాటు ఓ మోస్తరు వర్షాలు



నంద్యాల ఎడ్యుకేషన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): కర్నూలు, నంద్యాల జిల్లాల్లో రాబోయే ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడే అవకశముందని భారత వాతావరణ సంస్థ వెల్లడించింది. ఈ సంస్థ సైక్లోన్ వార్నింగ్ సెంటర్ జారీ చేసిన సమాచారం మేరకు కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 10నుంచి 25ఎంఎం వరకు వర్షాలు పడే అవకాశముంది. నైరుతి దిశగా గాలులు గంటలకు 20నుంచి 30కిలోమీటర్ల మేర వీస్తాయి. ఉదయం గాలిలో తేమ 74 నుంచి 75శాతం, మధ్యాహ్నం 48 నుంచి 60శాతం నమోదయ్యే అవకాశముంది.

● రైతులకు సూచనలు

ఆముదం, పత్తి, మొక్కజొన్న, కంది మొదలైన పంటలను జూన్ 15 తర్వాత విత్తుకోవాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు. ఎకరాకు రెండుకిలోల ట్రైకోడెర్మా విరిడీ జీవ శిలీంద్రాన్ని, 200 కిలోల పశువుల ఎరువు, 20 కిలోల వేపపిండితో కలిపి 15 రోజుల పాటు నీడలో మగ్గనిచ్చి తర్వాత పొలంలో చల్లుకోవాలని సూచించారు. రైతులు చివరి దుక్కిలో తప్పనిసరిగా పశువుల ఎరువును ఎకరాకు నాలుగు టన్నుల చొప్పున వేసుకోవాలని తెలియజేశారు.

సంగమేశ్వరుడిని చుట్టుముడుతున్న కృష్ణమ్మ
క్షేత్రంలో పెరుగుతున్న వరద 7



సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి 7

మహిళలంటే జగన్‌కు గౌరవం లేదు



- ఆగ్రహం వ్యక్తం చేసిన 'తెలుగు మహిళ'
- విశ్వేశ్వరయ్య సర్కిల్‌లో మహిళల నిరసన



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న టీడీపీ మహిళలు

కర్నూలు అర్బన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మహిళలపై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఏమాత్రం గౌరవం లేదని తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు మండిపడ్డారు. శుక్రవారం సాయంత్రం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట విశ్వేశ్వరయ్య సర్కిల్‌లో మహిళలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను కించపరిచేలా ప్రసారం చేసిన సాక్షి టీవీ డిబేట్‌లను బహిష్కరించాలని డిమాండ్ చేశారు. అమరావతి మహిళలపై సొంత మీడియాలో అసభ్యకరంగా మాట్లాడిన విషయంపై జగన్ ఇంత వరకు ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. వేలాది మంది ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లపైకి వచ్చి ఆ వాఖ్యను తప్పుబడుతుంటే జగన్ మాత్రం వ్యాఖ్యలకు మద్దతు పలకడం సిగ్గు చేటన్నారు. కొమ్మినేనికి సుప్రీంకోర్టు ఇచ్చింది కండిషన్ బెయిల్ మాత్రమే అనేది గుర్తు పెట్టుకోవాలన్నారు. ఇప్పటికైనా జగన్ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం కరపత్రాలను రహదారిపై దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రమణమ్మ, తెలుగు మహిళలు మారుతిశర్మ, శాంతమ్మ, రాధమ్మ, రేష్మ, అయాత్, జనసేన నాయకురాలు అనిత తదితరులు పాల్గొన్నారు.

ఆడిట్ వసూళ్లపై విచారణ జరిపించాలి

ఏపీ తెలుగునాడు మెడికల్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు



డీఎంహెచ్‌వోతో మాట్లాడుతున్న నాయకులు

కర్నూలు హాస్పిటల్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ఆడిట్ పేరుతో పీహెచ్‌సీల నుంచి ఎంఎల్‌హెచ్‌పీల నుంచి బలవంతపు వసూళ్లపై సమగ్ర విచారణ జరిపించాలని ఏపీ తెలుగునాడు మెడికల్ అండ్ ఎంప్లా యీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నాగరాజు డీఎంహెచ్‌వో పి.శాంతికళకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం సాయంత్రం జిల్లా వైద్యఆరోగ్య శాఖ కార్యాలయంలో ఆంధ్రజ్యోతిలో వచ్చిన 'ఆడిట్ వసూళ్లపై లెక్కసమర్పయామి' అన్న కథనాన్ని డీఎంహెచ్‌వో దృష్టికి తెచ్చారు. వసూళ్లు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనాన్ని చూశానని, దీనిపై ఏవో అరుణతో మాట్లాడినట్లు తెలిపారు. విచారణ జరిపించి వసూళ్లు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో తెలిపారు.

అటవీశాఖలో భారీగా బదిలీలు

కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లాలో అటవీశాఖలో కింది స్థాయి సిబ్బంది పెద్దఎత్తున బదిలీ అయ్యారు. సెక్షన్ అధికారి మొదలు సహాయ బీట్ అధికారి వరకు ఈ బదిలీలను చేపట్టారు. పరిపాలన సౌలభ్యం, దీర్ఘకాలంగా ఒకే స్థానంలో పనిచేస్తుండటంతో ఉన్నతాధికారులు ఈచర్యలు తీసుకున్నారు. నంద్యాల సామాజిక వన విభాగంలో అటవీ సెక్షన్ అధికారిగా పనిచేస్తున్న సి.విజయ భాస్కర్ రెడ్డిని ఆదోని సామాజిక వన విభాగానికి బదిలీ చేశారు. జలదుర్గం బీట్ అధికారిగా పనిచేస్తున్న సునీతను చింతలపేటకు, ప్రతాప్‌కుమార్‌ను తమ్మరాజుపల్లి నుంచి రామళ్లకోటకు, మహేష్‌ను రామతీర్థం నుంచి గని బీట్‌కు, శకుంతల మ్మను రామళ్లకోట బీట్ నుంచి జలదుర్గం బీట్‌కు, రేణుకను యాపర్ల పాడు నుంచి గార్గేయపురానికి, హనుకుమార్‌ను గని నుంచి తమ్మరాజు పల్లికి బదిలీచేస్తూ జిల్లా అటవీ అధికారి పి.శ్యామల ఉత్తర్వులు జారీ చేశారు. ఇదేక్రమంలో సహాయ బీట్ అధికారులు లక్ష్మీదేవిని యాపర్ల పాడు నుంచి రామళ్లకోటకు, వెంకటరెడ్డిని బేతంచెర్ల నుంచి గనికు, జ్యోత్స్నను గూళ్యం నుంచి పాణ్యం బీట్‌కు బదిలీచేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. బదిలీ అయిన ఉద్యోగులు తక్షణమే విధుల్లో చేరాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

హామీ నెరవేరిన వేళ...



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తోంది. అందులో కీలకమైన 'తల్లికి వందనం' పథకంలో భాగంగా తల్లుల ఖాతాల్లో శుక్రవారం నగదు బదిలీ చేసింది. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి సంబంధించిన రూ.13 వేలు నగదు తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. ఈ క్రమంలో లబ్ధిదారులు ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

సంతోషంగా ఉంది



ఒకే కుటుంబంలో నలుగురికి..

పాములపాడు, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): నలుగురు పిల్లలకు కలిపి తల్లికి వందనం పథకం కింద రూ.52 వేల జమ చేయడంతో సంతోషంగా ఉందని మద్దూరు గ్రామానికి చెందిన వడ్డె వెంకటలక్ష్మి, బాలకృష్ణ దంపతులు అన్నారు. సీఎం చంద్రబాబుకు, టీడీపీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు తిమ్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్న ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం ఫొటోకు క్షీరాభిషేకం

కోసిగి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): కోసిగిలోని 3వ వార్డు ఎస్సీ కాలనీకి చెందిన కల్లుబావి పద్మ, రవి దంపతులకు ముగ్గురు కూతుళ్లు. ప్రభుత్వం తల్లికి వందనం కింద ముగ్గురుకి కలిపి రూ.39వేలు తమ బ్యాంకు ఖాతాకు జమ కావడంతో వారి ఆనందానికి హద్దులు లేవు. వారు మాట్లాడుతూ కూలీ పని చేస్తూ మా పిల్లలను చదివించుకుంటున్నామని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం కింద తమ పిల్లలు ముగ్గురికి కలిపి రూ.39వేలు మా ఖాతాలో జమ చేయడం సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి తమ విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు క్షీరాషేకం చేశారు. కూటమి ప్రభుత్వానికి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లకు రుణపడి ఉంటామన్నారు.

సుంకమ్మ కుటుంబంలో ఆనందం



తల్లిదండ్రులతో విద్యార్థినులు

ఎమ్మిగనూరు టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 7వ వార్డు ఎరుకల కాలనీకి చెందిన సుంకమ్మకు తల్లికి వందనం పథకం కింద తన ముగ్గురు పిల్లలకు కలిపి రూ.39వేలు తల్లి సుంకమ్మ బ్యాంకు ఖాతాలో జమ అయిందని తల్లి సుంకమ్మ ఆనందం వ్యక్తం చేశారు. సుంకమ్మ, మారెన్న దంపతులు పొరకల వ్యాపారం చేసుకుంటూ పిల్లలను చదివిస్తున్నారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అమ్మఒడి అని ఒకరికే ఇచ్చారని, అయితే సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు తన ముగ్గురు పిల్లలకు తల్లికి వందనం పథకం కింద రూ.13 వేలు చొప్పు జమ చేశారని చెప్పారు. ఈ డబ్బుతో పిల్లల చదువుకు ఇబ్బంది ఉండదని, తమ పిల్లలను బాగా చదించుకుంటామని అన్నారు.

తల్లికి వందనం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది



నగదు జమ అయిందని చూపిస్తున్న తండ్రి

ఎమ్మిగనూరు రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారాచంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు తల్లికి వందనం జమ చేయడం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఎమ్మిగనూరు మండలం కె. తిమ్మాపురం గ్రామానికి చెందిన కురువ నరసప్ప అన్నారు. తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని పిల్లలను చదివించుకునేందుకు ఎంతో ఇబ్బంది పడేవాడినన్నారు. అయితే తమ ముగ్గురు పిల్లలకు రూ.39 వేలు జమ చేయడంతో తమ పిల్లల బడి ఖర్చులు పూర్తిగా తగ్గిపోయాయన్నారు.

ఇదీ! మాట నిలబెట్టుకోవడం



రూ.39వేలు ఇచ్చారు..

కోడుమూరు రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లద్దగిరి గ్రామానికి చెందిన పట్టె నాగేష్, రేణుక దంపతులకు ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు సంతానం. ఆ దంపతులు తమకున్న కొద్దిపాటి పొలంలో పనులు చేసుకుంటూ, మిగతా సమయంలో కూలీ పనులకు వెళతారు. అయితే చదువు విలువ గుర్తించి ముగ్గురు కూతుళ్లను పాఠశాలకు పంపుతున్నారు. బాబు అంగన్వాడీలో ఉన్నాడు. కూతుళ్ల సంధ్య, శాంతి, స్వప్న వరుసగా 8, 5, 4వ తరగతి చదువుతున్నారు. శుక్రవారం కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకంలో భాగంగా రేణుక బ్యాంకు ఖాతాకు రూ. 39 వేలు జమ చేసింది. మొబైల్ ఫోన్‌కు వచ్చిన మెసేజ్ చూసి ఆ దంపతులు ఉబ్బితబ్బిబ్బు అయ్యారు. మాట నిలబెట్టుకోవడం అంటే ఇదీ అని ఆ దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. సీఎంకు ఏమిచ్చి రుణం తీర్చుకోగలమని కొనియాడారు.

సాగునీటి శాఖలో 98 మంది బదిలీ

నంద్యాల మున్సిపాలిటీ జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ముగిసిన బదిలీల్లో ఎస్సార్బీసీ రెండు సర్కిళ్లతో పాటు తెలుగు గంగ సర్కిల్ పరిధిలో 98 మందిని బదిలీ చేసినట్లు సంబంధిత అధికారులు శుక్రవారం ఆంధ్రజ్యోతికి తెలిపారు. బదిలీ అయిన పలువురు ఉద్యోగులు బదిలీ స్థానాల్లో చేరినట్లు చెప్పారు. ఎస్సార్బీసీ సర్కిల్ పరిధిలో సీనియర్ అసిస్టెంట్లు 21 మంది, జూనియర్ అసిస్టెంట్లు ఐదుగురు 5, రికార్డు అసిసెంట్లు ఇద్దరు, ఆఫీస్ సబార్డినేట్లు ముగ్గురు, ఏటీఓలు ఇద్దరు, ఒక జెటిఓ బదిలీ కాగా సర్కిల్ 1 పరిధిలో సీనియర్ అసిస్టెంట్లు ఐదుగురు, జూనియర్ అసిస్టెంట్లు ఇరుగురు, రికార్డు అసిస్టెంట్లు ఇద్దరు, టీఓ, ప్రింటింగ్ టెక్నీషన్ ఒకరొకరిని బదిలీ చేసినట్లు ఎస్సార్బీసీ సర్కిల్ సూపరింటెన్‌డెంట్లు జె. మోహన్, లక్ష్మణ్ రావు, తెలుగు గంగ ఎన్‌టీపీఏ నరసింహారెడ్డి తెలిపారు.

'సమాన పనికి సమాన వేతనం' అమలు చేయాలి



కలెక్టర్‌కు వినతి పత్రం అంజజేస్తున్న కార్మికులు, సీఐటీయూ నాయకులు

నంద్యాల టౌన్, జూన్13 (ఆంధ్రజ్యోతి): గతంలో టీడీపీ హయాంలో ఇచ్చిన హామీ మేరకు 'సమాన పనికి సమాన వేతనం' ఒప్పందాన్ని ఆమలు చేయాలని మున్సిపల్ వాటర్‌వర్క్స్, స్ట్రీట్‌లైటింగ్ కాంట్రాక్ట్ వర్కర్స్ సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జీవో నెం.11 ప్రకారం జీతాలు చెల్లించాలన్నారు. ఇంజినీరింగ్, పారిశుధ్య కార్మికులకు టెక్నికల్, నాన్ టెక్నికల్ వారికి జీవో నెం 1615, 2013 ప్రకారం జీతాలు ఆమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 20వ తేదీ తర్వాత తమ సంఘం ఆధ్వర్యంలో సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దుర్గన్న పాల్గొన్నారు.

మహానుభావులకు పెద్దపీట



టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన విద్యార్థిమిత్ర కిట్లతో విద్యార్థినులు

- దొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకం
- సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పేరుతో స్టూడెంట్ కిట్
- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యావేత్తలు, మేధావులు, ప్రజాసంఘాలు



జగనన్న విద్యాకానుక



సర్వేపల్లి రాధాక్రిష్ణ కిట్

కొలిమిగుండ్ల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ హయాంలో వివిధ పథకాలపై ఏర్పాటు చేసిన బొమ్మలకు కూటమి ప్రభుత్వం ఎట్టకేలకు ముగింపు పలికింది. మహానుభావుల పేర్లకు పెద్దపీట వేసింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పథకం పేరు నుంచి లోగో వరకు అత్యంత పారదర్శకంగా అందరికీ ఆమోదయోగ్యంగా రూపొందించడాన్ని విద్యావేత్తలు, మేధావులు అభినందిస్తున్నారు. ఇప్పటికే మధ్యాహ్న బోజన పథకానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనమేరకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పేరుతో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నారు. విద్యార్థులకు అందించే విద్యామిత్ర కిట్‌కు మహాపండితుడు, గొప్ప విద్యావేత్త, భారత రెండవ రాష్ట్రపతి, ఉపాధ్యాయుల ఆరాధ్య దైవం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్రగా నామకరణం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న స్కూల్ బ్యాగులు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, డిక్షనరీలు, సమ దుస్తులు, బూట్లు, బెల్టులు, ఇలా అన్నింటిపైనా సర్వేపల్లి రాధాకష్ణన్ విద్యామిత్ర పేరు, ప్రభుత్వ లోగో తప్ప మరే ఇతర బొమ్మలు లేకుండా చేశారు. జూన్-12న పాఠశాలలు ప్రారంభమైన రోజే విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, యునిఫాం పంపిణీ చేసి, విద్యార్థులు అసౌకర్యానికి గురి కాకుండా చర్యలు చేపట్టారు.

నంద్యాల జిల్లాలో 1171 ప్రాథమిక పాఠశాలలు, 298 ప్రాథమికోన్నత పాఠశాలలు, 490 ఉన్నత పాఠశాలలు ఉండగా, ఇందులో 3,14,110 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 90శాతం విద్యార్థులకు ఇప్పటికే పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేయడంపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అవుకు వాసికి రాయల్ ఫెలో అవార్డు

- ఆది మానవుల ఉనికిపై పరిశోధనలు
- ఐఓఏఎస్‌డీ నుంచి అవార్డు అందుకున్న అనిల్‌కుమార్



ఎర్రమల కొండల్లో కనుగొన్న రాతి చిత్రాలు



అవార్డుతో అనిల్‌కుమార్

అవుకు, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లా అవుకు గ్రామానికి చెందిన యువ శాస్త్రవేత్త ఆవుల అనిల్‌కుమార్ యువతకు స్ఫూర్తిదాయకం. ఆది మానవుల ఉనికిపై పరిశోధనలు జరిపి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ అకడమిక్ అండ్ సైంటిఫిక్ డెవలప్‌మెంట్ (ఐఓఏఎస్‌డీ) నుంచి అరుదైన రాయల్‌ఫెలో అవార్డును ఈనెల 10వ తేదీన అందుకొని అవుకు గ్రామానికి గౌరవాన్ని తెచ్చిపెట్టారు. అవుకు పట్టణానికి చెందిన ఆవుల మద్దిలేటి, విజయకుమారి దంపతుల రెండో కుమారుడు అనిల్‌కుమార్. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో బీటెక్‌లో సీఎస్‌సీ పూర్తి చేశారు. పురావస్తు శాస్త్రం ఒక పాఠ్యాంశంగా ఎంచుకొని అవుకు మండలం ఎర్రమల కొండల్లో ఆదిమానవుల ఉనికిపై విస్తృత పరిశోధనలు చేశారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ పరిశోధనా సంస్థచే 2023 జూలై 31వ తేదీన ఇంటర్నేషనల్ జనరల్ ఆఫ్ రీసెర్చ్ అండ్ అనలిటికల్ రివ్యూస్ అవార్డును అందుకున్నారు. ఎర్రమల కొండల్లో 4వేల సంవత్సరాల క్రితమే ఆదిమానవులు ఉన్నట్లు కనుగొన్నాడు. 2300 రాతి చిత్ర ఆనవాళ్లు, 92 గుహల్లో ఆది మానవులు నివసించిన ఆధారాలు సేకరించారు. ఆది మానవులతో పాటు ఆనాటి జంతువులు, వేట సామగ్రి, రాళ్లపై అరుదైన లిపి భాషను గుర్తించారు. పరిశోధనలు జరిపి పురావస్తుశాఖకు పంపారు. తాను చేసిన పరిశోధనలకు శాస్త్రవేత్తగా గుర్తింపు రావటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు

విమాన ప్రమాదంపై ఊహా చిత్రం



గుజరాత్‌లో జరిగిన విమాన ప్రమాదంపై నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కోటేష్ ఊహాచిత్రాన్ని వాటర్ కలర్స్ పెయింట్స్‌తో వేశారు. చిత్రకారుడు తన చిత్రంలో గురువారం గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లేందుకు బయలు దేరిన విమానం 59సెకన్లలో ఎయిర్‌పోర్టు సమీపంలో మెడికల్‌కాలేజీ హాస్టల్‌పై కూలడంతో విమానంలో వున్న 240మంది ప్రయాణికులు, మెడికల్ కాలేజీ విద్యార్థులు 50మంది మరణించారు. చిత్రకారుడు ఈచిత్రంలో విమాన ప్రమాదంలో ఎగిసిన మంటల్లో భయాందోళనతో, ఆర్తనాదాలతో మరణించిన వారు, గుర్తుపట్టలేని మృతదేహాలు, తెగిన శరీర భాగాలు, రక్తపు మాంసపు ముద్దలు, ఇంతమందికి చావుకు కారణమైన బోయింగ్ విమానాన్ని ఇలా చిత్రంలో చూపించారు. **- నంద్యాల కల్చరల్, ఆంధ్రజ్యోతి**

కిసాన్ క్రెడిట్ కార్డు లోన్లు పొందండి

- మత్స్యకారుల జిల్లా సహకార సంఘం చైర్మన్ నవీన్ కుమార్



మాట్లాడుతున్న చైర్మన్ నవీన్ కుమార్

కర్నూలు అగ్రికల్చర్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి ఎన్నో పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తోందని వీటిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఉమ్మడి జిల్లా మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ బీఎస్ నవీన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నవీన్ కుమార్ అధ్యక్షతన కర్నూలు మత్స్య శాఖ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి జిల్లాలోని మత్స్యకార సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా డిప్యూటీ డైరెక్టర్ రంగనాథబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ కిసాన్ క్రెడిట్ కార్డు లోన్లను అర్హతగల మత్స్యకారులందరూ వినియోగించుకోవాలని సూచించారు. కిసాన్ క్రెడిట్ కార్డును ఏ విధంగా పొందాలో.. లీడ్ బ్యాంకు మేనేజర్ రామచంద్రరావు మత్స్యకారులకు అవగాహన కల్పించారు. అనంతరం మత్స్య సహకార శాఖ డిప్యూటీ డైరెక్టర్ రంగనాథబాబు మాట్లాడుతూ మన చెరువు - మన సీడ్ అనే నినాదంతో మత్స్యకారులు చేపల సీడ్‌ను స్వయంగా పెంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నంద్యాల జాయింట్ డైరెక్టర్ రాఘవరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ రంగనాథబాబు జిల్లాలోని సుమారు 100 మత్స్యకార సంఘాలకు వేయి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో సంఘాల ప్రతినిధులు వీరేష్, శ్రీనివాసులు, డైరెక్టర్లు భాస్కర్, శేఖర్, నాగశేషులు, నాగేష్, మద్దిలేటి, ఏడీప సంధ్యారాణి, ఎఫ్‌డీవోలు మద్దిలేటి, మల్లికార్జున, నాగార్జున పాల్గొన్నారు.

అభివృద్ధిపై అధ్యయనం

నంద్యాల రూరల్ జూన్ 13 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధిపై అధ్యయనం చేయడానికి బిహార్ రాష్ట్రానికి చెందిన 35 గ్రామాల సర్పంచ్ బృందం మండలంలోని పాండురంగాపురం గ్రామానికి వచ్చింది. శుక్రవారం ఎన్ఐఆర్‌డీ (పీఆర్) సెంటర్ హెడ్ అశోక్‌కుమార్‌బ ంజా, ఏపీ, తెలంగాణ కన్సల్టెంట్స్ నాగేశ్వరరావు, ఆశాలత పర్యవేక్షణలో పాండురంగాపురాన్ని సందర్శించారు. ఈసందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రాయోజిత పథకాలు, నిధుల విడుదల, అభివృద్ధి పనుల నిర్మాణం, ప్రజా సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థలను సంబంధిత అధికారులు సర్పంచ్‌లకు వివరించారు. ప్రభుత్వం నుంచి ప్రయోజనాలు అందుకున్న ప్రజలు ప్రభుత్వానికి పన్నుల రూపంలో చెల్లించే పన్నులను విపులీకరించారు. గ్రామంలో సమస్యల పరిష్కారం కోసం 11మందితో కమిటీ నియమించినట్లు అధికారులు తెలిపారు. గ్రామంలోని ప్రజలు చక్కటి అవగాహనతో భావతరాలకు ఆదర్శంగా నిలిచేందుకోసం స్వయం కృషితో ముందుకు సాగే విధివిధానాలను తెలుసుకున్నారు. స్వయం ఉపాధి రంగాల్లో జీవన వికాస నైపుణ్యాలను ఎలా సాధించగలిగారో వివరించారు. ప్రభుత్వ సహకారంతో కాకుండా స్వయం సంవృద్ధితో సాధించిన అభివృద్ధికి పాండురంగాపురానికి పలు అవార్డులు దక్కడంతో అధ్యయనం కోసం వచ్చిన బిహార్ సర్పంచ్‌లు గ్రామస్థులను అభినందించారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో రాంబాబు, ఎంపీడీవో సుగుణశ్రీ, డిప్యూటీ ఎంపీడీవో శివనాగజ్యోతి, సర్పంచ్ డోలావతి తదితరులు పాల్గొన్నారు.

బెలుం గుహలకు ప్రాచుర్యం..





బెలుం గుహల ప్రధాన ద్వారం, గుహల అందాలను తిలకిస్తున్న పర్యాటకులు

- భౌగోళిక వారసత్వ గుర్తింపునిచ్చిన జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
- దేశ పర్యాటక పటంలో దక్కనున్న ప్రత్యేక స్థానం
- అంతర్జాతీయంగా ప్రచారం దక్కే అవకాశం

కొలిమిగుండ్ల, జూన్ 13(ఆంధ్రజ్యోతి): కొన్ని వేల సంవత్సరాల క్రితం నదీ ప్రవాహంతో సహజ సిద్ధంగా ఏర్పడిన బెలుం గుహలకు మరింత అరుదైన గుర్తింపు దక్కింది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా బెలుం గుహలను భౌగోళిక వారసత్వ ప్రదేశంగా గుర్తిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే ప్రపంచంలోనే హిమయాత్ గుహల తర్వాత రెండో అతి పెద్ద గుహలుగా, దేశంలో అతి పొడవైన గుహలుగా బెలుం గుహలు ప్రసిద్ధి కెక్కాయి. నిత్యం దేశ విదేశీ పర్యాటకులతో కళకళలాడుతున్న బెలుం గుహలు ప్రవేశ రుసుం ద్వారా రూ.1కోటి నుండి రూ.1.50కోట్ల వరకు పర్యాటక శాఖకు ఆదాయాన్ని గడిస్తున్నాయి. ఈ గుహలను మొట్ట మొదటగా 1884లో ఐరోపాకు చెందిన రాబర్ట్ బ్రూస్‌పూటే వెలుగులోకి తెచ్చారు. ఆ తర్వాత 1982-84 మధ్య కాలంలో హెచ్‌డి గేబర్ అనే పశ్చిమ జర్మనీకి చెందిన గుహల పరిశోధకుడు తన బృందంతో గుహల్లో పరిశోధన జరిపారు. టార్చ్ లైట్ల సహాయంతో 3.225 కిలోమీటర్లు లోపలికి వెళ్లి, పరిశోధించి, గుహల మ్యాప్‌ను రూపొందించారు. అనంతరం 1989లో ఏపీ ఆర్కియాలజీ డిపార్టుమెంట్ వారు గుహలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. 1997లో ఆల్ ఇండియా రేడియో బృందం స్థానికుల సహాయంతో గుహలను సందర్శించి, మొట్టమొదటగా ప్రత్యేక కథనాన్ని ఆకాశవాణి ద్వారా ప్రపంచానికి తెలియజేశారు. 2000 సంవత్సరంలో ఏపీ టూరిజం శాఖ వీటిని అభివృద్ధి చేసింది. రూ.1 కోటికి పైగా నిధులతో గుహల్లో లైటింగ్, సీసీ రోడ్డు, ఆక్సిజన్ కోసం బ్లోయర్స్, వాటర్ ఫౌంటెన్లు, వంతెనలు తదితర ఏర్పాట్లు చేశారు. 2003లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో అప్పటి పర్యాటక శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ గుహలను జాతికి అంకితం చేశారు.

బెలుం గుహల చరిత్ర

ఆసియా ఖండానికే తలమానికంగా ఉన్న బెలుం గుహల పొడవు సుమారు 2,114 మీటర్లు. ప్రపంచంలో ప్రథమ స్థానంలో అమెరికాలోని హిమయాత్ గుహలుండగా, రెండో స్థానంలో బెలుం గుహలు ఉండడం గర్వించదగ్గ విషయం. బెలుం గ్రామానికి దగ్గరగా, బెలుంలో ఉండే మరో గుహ(బావి)తో ఇవి అనుబంధంగా ఉండటంతో బెలుం గుహలుగా ప్రాచుర్యం లభించింది. బెలుం గుహలకు మూడు ముఖ ద్వారాలు ఉన్నాయి. ఒకటి గుహల్లోకి వెళ్లే ద్వారం అయితే రెండోది బెలుం గుహలకు 2 కిలోమీటర్ల దూరంలో బెలుం గ్రామంలో ఉంది. ఇది ఎప్పుడూ నీటితో నిండి ఉంటుంది. దీన్ని గ్రామస్థులు దిగుడు బావిగా ఉపయోగిస్తున్నారు. ఇక మూడోది గుహల్లోకి ప్రవేశించే ద్వారం పక్కనే కనిపిస్తుంది. గుహల్లోకి ప్రవేశించగానే లోపల 100 మీటర్ల విశాలంతో రహదారి కనిపిస్తుంది. ఎత్తు 20 మీటర్లకు పైబడి కనిపిస్తుంది. అలా కొంత దూరం లోపలికి వెళితే 50 మీటర్లు వెడల్పుమరింత లోపలికి వెళితే ఒక్క మనిషి మాత్రమే లోపలికి వెళ్లగలిగే ఇరుకుగా ఉన్నాయి. ఇంత చిన్న చిన్న పాయలుగా విడిపోయిన గుహలను పర్యాటక శాఖ ఇప్పటికీ అభివృద్ధి చేయకపోయింది. మరోవైపు ఈ బెలుం గుహలకు అనంతపురం జిల్లా గుత్తి గుహలతో అనుసంధానం ఉందనే ప్రచారం ఉంది. తాజా గుర్తింపుతో బెలుం గుహలకు మరింత ప్రత్యేకత ఏర్పడింది.

నేడు ఉస్మానియాకు మంత్రి టీజీ భరత్

- కళాశాలలో నూతన భవన ప్రారంభోత్సవం



కర్నూలు అర్బన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ఉస్మానియా కళాశాలలో రూ.1.40 కోట్ల రూసా నిధులతో నిర్మించిన నూతన భవన ప్రారంభోత్సవానికి మంత్రి టీజీ భరత్ హాజరవుతారని కళాశాల కరస్పాండెంట్ అజ్రాజావేద్ తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు. శనివారం ఉదయం 11 గంటలకు 4 తరగతి గదులు, రెండు ల్యాబ్‌లను మంత్రి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కలెక్టర్ రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ నవ్య, ఎంపీ బస్తిపాటి నాగరాజు, మేయర్ బీవై రామయ్య, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కార్పొరేషన్ కమిషనర్ రవీంద్రబాబు పాల్గొంటారని తెలిపారు.

బెలుం గుహలకు వారసత్వ గుర్తింపుపై మంత్రి బీసీ హర్షం



బనగానపల్లె, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కొలిమిగుండ్ల మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బెలుం గుహలకు భౌగోళిక వారసత్వ గుర్తింపు లభించడంపై రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి హర్షం వ్యక్తంచేశారు. శుక్రవారం ఆయన బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ బెలుం గుహలను ప్రత్యేక వారసత్వ ప్రదేశంగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించడం సంతోషకరమని అన్నారు. దేశ పర్యాటక ప్రదేశాల పటంలో బనగానపల్లె నియోజకవర్గంలో ఉన్న బెలుం గుహలకు స్థానం దక్కడం మనకందరికీ గర్వకారణం అన్నారు.

బైకులు ఢీ.. యువకుడి మృతి

- మరో ఇద్దరికి తీవ్రగాయాలు

మంత్రాలయం, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుగూరు ఎస్ఎస్ ట్యాంకు క్రాస్‌రోడ్డు వద్ద గురువారం రాత్రి రెండు రెండు బైకులు ఢీ కొని యువకుడు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఎస్ఐ శివాంజల్ శుక్రవారం తెలిపిన మేరకు.. ఎమ్మిగ నూరు మండలం బనవాసికి చెందిన కురువ శివ(22) కంబాలదిన్నెలో ఏరువాక పౌర్ణమి ఉత్సవాల్లో పాల్గొని భార్య గ్రామమైన మంత్రాలయానికి బైక్‌పై బయలుదేరాడు. అదే సమయంలో ఇబ్రహీంపురం గ్రామానికి చెందిన బోయ జక్కుల నరసింహులు, ఈడిగ వీరేష్ సుంకేశ్వరి గ్రామం నుంచి స్వగ్రామానికి మరో బైక్‌పై వస్తుండగా.. సుగూరు ఎస్ఎస్ ట్యాంకు వద్ద రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. కురువ శివ పక్కనే ఉన్న నీటి తొట్టిలో పడి ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందగా, మిగతా ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన ఇద్దరిని ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు. మృతుడు శివకు మంత్రాలయానికి చెందిన శైలజతో ఏడాది క్రితమే వివాహమైంది. భార్య తొమ్మిది నెలల గర్భవతి. మంత్రాలయం ఎస్ఐ శివాంజల్ కేసు నమోదు చేసి మృత దేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వాసపత్రికి తరలించారు. భార్య శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

కోడుమూరు రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోరంట్ల మజరా కొత్తపల్లి గ్రామంలో విద్యుదాఘాతంతో ఒక ఎద్దు మృతి చెందింది. యజమానితోపాటు మరో ఎద్దు గాయపడింది. శుక్రవారం కంచి రవి అనే రైతు తన ఎద్దులతో మరో రైతు పొలంలో పత్తి పంటకు ఎరువు వేయడానికి బాడుగకు వెళ్లాడు. పత్తి పంటలో ఎరువు వేస్తుండగా బోరు మోటారుకు కట్టెలపై తగిలించిన విద్యుత్ తీగలు గెడం ఇనుప నగలకు తగిలి కిందపడ్డాయి. ఈ ప్రమాదంలో విద్యుదాఘాతానికి గెడంపైన ఉన్న రవి పొలంలో పడిపోయాడు. ఎద్దులు అలాగే ముందుకెళ్లాయి. దీంతో ఒక ఎద్దు కాళ్లకు విద్యుత్‌తీగ తగిలడంతో అక్కడే మృతి చెందింది. ఇది గమనించిన పక్క పొలంలో ఉన్న రైతులు పరుగున వెళ్లి ట్రాన్స్‌ఫారం వద్ద సరఫరా నిలిపివేశారు. గాయపడిన యజమాని రవిని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో మరో ఎద్దు కూడా గాయపడింది. సుమారు రూ. లక్ష విలువ చేసే ఎద్దు మృతి చెందడంతో కుటుంబసభ్యులు విలపించారు.

జొన్నగిరిలో చోరీ..

- రూ.లక్ష నగదు, 3 తులాల బంగారం అపహరణ



దొంగలు పగులకొట్టిన బీరువా

తుగ్గలి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళం పగులకొట్టి బీరువా తెరిచి రూ.లక్ష నగదు, మూడు తులాల బంగారు నగలను దుండగులు దోచుకెళ్లారు. మండలంలోని జొన్నగిరికి చెందిన పార్వతయ్య శెట్టి కుటుంబ సభ్యులతో కలిసి గురువారం సాయంత్రం మంత్రాలయానికి స్వామివారి దర్శనం కోసం వెళ్లి తిరిగి శుక్రవారం ఇంటికి వచ్చి చూడగా.. ఇంట్లో చోరీ గుర్తైందని గుర్తించారు. జొన్నగిరి పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూజ్ టీమ్‌లను పిలిపించి తనిఖీ చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్, జొన్నగిరి ఎస్ఐ మల్లికార్జున కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గౌతమ బుద్ధుడి సాక్షిగా యోగాసనాలు



యోగాసనాలు వేస్తున్న ప్రజలు

కొలిమిగుండ్ల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ పర్యాటక కేంద్రం బెలుం గుహల ఆవరణంలో శుక్రవారం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల, డివిజన్ స్థాయి ఉద్యోగులతో పాటు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొని ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో నరసింహులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాలకు నంద్యాల జిల్లాలో ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. నిత్యం యోగా సాధనతో మనిషి సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చన్నారు. ప్రతి మనిషి దైనందిన జీవితంలో యోగా భాగం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో వెంకటరమణ, ఏపీ టూరిజం శాఖ పీడీ సత్యనారాయణ, విద్యుత్ శాఖ ఎస్సీ , ఆయుష్ అధికారి యశోద, డోన్ ఆర్డీవో నరసింహులు, డిఎల్ డీవో నరసింహారెడ్డి, కొలిమిగుండ్ల, అవుకు మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో నరసింహులు

సంగమేశ్వరుడిని చుట్టుముడుతున్న కృష్ణమ్మ

- శ్రీశైలానికి పోటెత్తుతున్న వరద
- కనువిందు చేస్తున్న ప్రకృతి అందాలు
- ఉపాధి పొందుతున్న మత్స్యకారులు
- నేడు గర్భాలయంలోకి నదీ జలాలు ప్రవేశించే అవకాశం



సంగమేశ్వర ఆలయానికి నలువైపులా చేరుతున్న కృష్ణా జలాలు

ఆత్మకూరు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): జిల్లాలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సప్తనదుల సంగమేశ్వర క్షేత్రం నదీజలాల నడుమ ద్వీపకల్పంగా దర్శనమిస్తోంది. ఎగువ రాష్ట్రాల్లో కురిసిన భారీవర్షాలతో కొన్నిరోజులుగా శ్రీశైలానికి వరద కొనసాగుతోంది. దీంతో శ్రీశైలం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ప్రదేశంలో వెలసిన సంగమేశ్వర క్షేత్రాన్ని నదీజలాలు రోజురోజుకూ ముంచెత్తుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం 6గంటల సమయానికి శ్రీశైల జలాశయానికి జూరాల ప్రాజెక్ట్ నుంచి 15241 క్యూసెక్కులు, సుంకేసుల జలాశయం నుంచి 21,895 క్యూసెక్కుల చొప్పున మొత్తం 37139 క్యూసెక్కుల వరద వచ్చిచేరుతోంది. దీంతో జలాశయంలో 57.1874 టీఎంసీల నీటి నిల్వలతో పాటు 836.70అడుగుల నీటిమట్టం నమోదైంది. ఈ లెక్కన సంగమేశ్వరాలయం పశ్చిమ ద్వారంలోని చివరి మెట్టువరకు నదీజలాలు వచ్చి చేరాయి. అదేక్రమంలో ఆలయానికి చేరుకునే రహదారి మినహాయించి అన్ని వైపుల వరద జలాలు చుట్టుముట్టడంతో ప్రస్తుతం క్షేత్రం ద్వీపకల్పంగా కనిపిస్తోంది. దిగువ పుష్కర ఘాట్ వద్దకు నదీ జలాలు సమృద్ధిగా చేరుకున్నాయి. కొన్ని రోజులుగా శ్రీశైల జలాశయానికి స్వల్పంగా వరద కొనసాగుతున్నప్పటికీ అదేస్థాయిలో విద్యుత్ ఉత్పత్తితో పాటు పలు సాగునీటి పథకాలకు నీటి విడుదల కొనసాగుతుండటంతో నీటిమట్టం నిలకడగా ఉంటుంది. శ్రీశైలానికి వరద ప్రవాహం కొంత మేర పెరిగింది. ఇదే ప్రవాహం కొనసాగితే శనివారం గర్భాలయంలోకి నదీజలాలు ప్రవేశించే అవకాశం ఉంది.



పశ్చిమ ద్వారం చివరి మెట్టు వరకు చేరిన వరదజలాలు

ఆధ్యాత్మికతతో పాటు..

సప్తనదుల సంగమేశ్వరం క్షేత్రం అధ్యాత్మికతతో పాటు ప్రకృతి అందాలతో కనువిందు చేస్తోంది. శ్రీశైల జలాశయానికి వరద కొనసాగుతుండటంతో చెంతనే సప్తనదీ జలాల పరవళ్లతో పాటు చుట్టు నల్లమల పచ్చటి అందాలు అక్కడికి వచ్చిన వారిని మంత్రముగ్ధుల్ని చేస్తున్నాయి. మత్స్యకారుల జీవన విధానం ఆశ్చర్యాన్ని కల్గిస్తోంది. ప్రస్తుతం సంగమేశ్వర క్షేత్రంలో వరద ప్రవాహం ఉండటంతో ఈ సమయంలో చేపల వేట అధికంగా ఉంటుందని మత్స్యకారులు కుటుంబసమేతంగా చేపల వేటను కొనసాగిస్తున్నారు. ఉదయాన్నే ఓ విడత పుట్టీలపై నదీజలాల్లో ప్రయాణించి వలలు వేస్తారు. ఆ తర్వాత మరుసటి రోజు వలలను తిరిగి సేకరించి అందులో చిక్కిన చేపలను పడుతున్నారు. ఈ రకంగా సేకరించిన చేపలను విక్రయించుకుని తమ జీవనాన్ని సాగిస్తున్నారు. కృష్ణాతీరం నుంచి ఇతర ప్రాంతాలకు చేపలను ఎగుమతి చేసే వాహనాల డ్రైవర్ల ద్వారా నిత్యావసర సరుకులను తెప్పించుకుని బయటి ప్రపంచంతో ఏ మాత్రం సంబంధం లేకుండా కృష్ణాతీరంలోనే గడిపేస్తున్నారు. కనీసం రాత్రివేళల్లో విద్యుత్ సదుపాయం లేకున్నప్పటికీ కృష్ణమ్మ సవ్వడులు, ఆకాశంలోని వెన్నెలే వారికి అండదండలుగా నిలుస్తున్నాయి. శ్రీశైలం జలాశయంలో నీటినిల్వలు తగ్గే వరకు ప్రతిరోజు వారి జీవనపోరాటం బిజీబిజీగా గడుస్తోంది.

సిద్ధమైన మరబోట్లు



శ్రీశైల జలాశయం నీటిమట్టం ఆధారంగానే..

శ్రీశైల జలాశయం నీటిమట్టం ఆధారంగానే సంగమేశ్వర క్షేత్ర జలాధివాసం జరగడం పరిపాటిగా వస్తోంది. శ్రీశైల జలాశయంలో 839 అడుగుల నీటిమట్టం నమోదైతే సంగమేశ్వరంలోని గర్భాలయంలోకి నదీజలాలు ప్రవేశిస్తాయి. 854 అడుగులకు చేరుకున్నటయితే ముఖమం టపం, 865అడుగులకు ఆలయం శిఖరం పూర్తిగా నీటమునగనుంది. కాగా శ్రీశైలం జలాశయం వెనకతట్టు జలాల్లో 1981లో జలాధివాసమైన సంగమేశ్వరుడు సుమారు 22ఏళ్ల తర్వాత 2003లో తొలిసారిగా నదీజలాల నుంచి బయల్పడ్డాడు. సంగమేశ్వరుడు వేపదారు శివలింగం ప్రతిఏటా ఎనిమిది నెలల పాటు సప్త నదీజలాల్లో జలాధివాసమై నాలుగు నెలలు భక్తులచే పూజలందుకుంటున్నాడు. ఈ ఏడాది మార్చి నెలలో నదీజలాల నుంచి ఆలయం పూర్తిగా బయల్పడి తిరిగి నాలుగు నెలలకు జలాధివాసానికి సిద్ధమవ్వడం గమనార్హం.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

- నగర పాలక సంస్థ కార్మికులతో టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి



తిక్కారెడ్డికి వినతి పత్రం ఇస్తున్న కార్మికులు

కర్నూలు అర్బన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ మీది.. మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి అన్నారు. శుక్ర వారం జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులతో సమావేశం నిర్వహించారు. కార్మిక నాయకులు మాట్లాడుతూ అత్యవసర విభాగంలోని నీటి సరఫరా, వీధి దీపాల కార్మికులకు, ఇంజనీరింగ్ టెక్నికల్, నాన్ టెక్నికల్ విభాగాల్లో పని చేస్తున్న వారికి వేతనాలు రూ 29,200, రూ. 24,500 చెల్లించాలని కోరారు. వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయ్యాలని, 15 సంవత్సరాలు పైబడిన కార్మికులను క్రమబద్ధీకరంచాలని, విధి నిర్వహణలో చనిపోయిన కార్మికులకు రూ. 10లక్షలు, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. వీటికి స్పందించిన జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి మాట్లాడుతూ సంబంధిత మంత్రి, సీఎం చంద్రబాబు దృష్టికి ఈ సమస్యలను తీసికెళతానని అన్నారు. కార్మిక నాయకులు మనోహర్, నాగశేషులు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలపై దూసుకెళ్లిన కారు

- ఒకరు మృతి
- ఆరుగురికి గాయాలు

ఆళ్ళగడ్డ, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల గ్రామ సమీపంలో హైవేపై వెళుతున్న మూడు ద్విచక్రవాహనదారులపై కారు దూసుకొని వెళ్లడంతో నందిని(18) అనే యువతి మృతిచెందగా ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రకాశం జిల్లా గిద్దలూరు గ్రామానికి చెందిన ప్లాస్టిక్ వస్తువులు అమ్ముకునే చిరు వ్యాపారులు ఆరుగురు బైక్‌లపై ఆళ్లగడ్డకు వస్తుండగా కడప వైపు వెళుతున్న కారు ఈ మూడు బైకులను వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నందిని అక్కడికక్కడే మృతిచెందగా రత్నవేలు, రామయ్య, సుజాత, చిన్నరామయ్యతో పాటు మరో ఇద్దరు గాయపడ్డారు. వీరిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరి కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. రూరల్ పోలీస్‌స్టేషన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

లైనింగ్ కూలిపోవడం ఏమిటి?

- హెచ్ఎన్ఎస్ఎస్ పనులు నాణ్యతతో చేపట్టాలి
- 75 చెరువులకు నీరు నింపాలి
- యూరియా కొరత రాకుండా చూడండి
- జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి
- ముగిసిన జడ్పీ స్థాయి సంఘ సమావేశాలు



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి

కర్నూలు, న్యూసిటీ, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): పత్తికొండ నియోజకవర్గంలో హెచ్ఎన్ ఎస్ఎస్(హంద్రీనీవా సుజల స్రవంతి) కాలువకు సంబంధించి లైనింగ్ పనులు వేసి ఒక్కరోజులోనే కూలిపోవడం ఏమిటని అధికారులపై జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జడ్పీ మినీ సమావేశం భవనంలో ఏడు స్థాయి సంఘ సమావేశాలు జరిగాయి. చైర్మన్ అధ్యక్షత వహించగా సీఈవో నాసరరెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో జరుగుతున్న వివిధ శాఖలకు సంబంధించి అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలో హెచ్ఎన్ఎస్ఎస్ లైనింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. 75 చెరువులకు వెంటనే నీరు నింపాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మిస్తున్న జాతీయ రహదారులకు సంబంధించి స్థానిక ప్రజల సలహాలు తీసుకోవాలన్నారు.

గతేడాది యూరియా కొరత ఉందని, ఈ సంవత్సరమైనా సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. బ్యాంకుల్లో రైతులకు సబ్సిడీ రుణాలివ్వడం లేదని అధికారులు క్షేత్రస్థాయి లో పరిశీలించాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారు లకు తాగునీటి కోసం నిధులు మంజూరు చేసినా బిల్లులను సమర్పించడంలో నిర్లక్ష్యం ఎందుకు వహి స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులిచ్చాక కూడా పనులు చేయకుంటే ఎలా అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, ఉమెన్ వెల్ఫేర్ కింద మంజూరు చేసిన నిధులకు సంబంధించి పూర్తి స్థాయి బిల్లులను జడ్పీకి త్వరితగతిన పంపాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఈవో వెంకట సుబ్బారెడ్డి, చైర్మన్ సీసీ అశ్విని కుమార్, పరిపాలన అధికారి జితేంద్ర, జడ్పీటీసీలు, సుంకన్న, రంగనాథగౌడు, సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

అధికారులు గైర్హాజరు

స్థాయి సంఘ సమావేశాలకు ఉమ్మడి జిల్లాల కీలక శాఖ అధికారులు హాజరు కాలేదు. దీంతో కిందిస్థాయి అధికారులు హాజరు కావడంతో చైర్మన్ అసహనం వ్యక్తం చేశారు. 60 రోజులకు ఒక్కసారి జరిగే స్థాయి సంఘ సమావేశాలకు జిల్లా అధికారులు రాకుంటే ఎలా అని ప్రశ్నించారు.

తీర్మానాలు:

జిల్లా పరిషత్ చైర్మన్ పాత భవనాన్ని 2019లో రత్నమయ్య అనే హోటల్ యజమాని హోటల్ నిర్వహణ కోసం దక్కించుకున్నారు. దానికి మరమ్మతులు చేసుకోవాల్సింది పోయి నేలమట్టం చేశాడు. దీనిపై జడ్పీ అధికారులు కోర్టును ఆశ్రయించారు. ఇటీవల కాలంలో రత్నమయ్యకు అనుకూలంగా కోర్టు నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ క్రమంలో పాతభవనాన్ని యథావిధిగా నిర్మించడానికి రూ.1.25 కోట్లు ఖర్చు అవుతుందని పీఆర్ అధికారులు అంచనాలు వేశారు. ఈ నేపథ్యంలో హోటల్ యజమాని రూ.1.25 కోట్లు జడ్పీకి డిపాజిట్ చేయాలని సమావేశంలో తీర్మానించారు.

- డివిజనల్ డెవపల్‌మెంట్ కార్యాలయాల మరమ్మతులకు నిధులు మంజూరు చేసే విధంగా తీర్మానించారు. గడివేముల మండలంలో ఆర్‌వో ప్లాంటు నిర్మించరాదని తీర్మానించారు. జడ్పీ ఆవరణలో ఉన్న వాణిజ్య ప్రకటనలకు సంబంధించి గతంలో ఉన్న యజమాని వచ్చే సంవత్సరం మార్చి వరకు గడవు అడిగారు. అయితే పాతబకాయిలు చెల్లిస్తేనే గడువు పెంచేలా తీర్మానించారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు..

పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్నారని, ప్రభుత్వం రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. అర్హులందరికీ బీమా వర్తింపజేయాలి. దేవనకొండ మండలం కుంకనూరులో ఓవర్‌హెడ్ ట్యాంకు శిథిలావస్థకు చేరింది. మరమ్మతులు చేపట్టాలి. మద్దికెర మండలంలో జగనన్న కాలనీలో జేజేఎం కింద చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని జడ్పీటీసీ కోరారు. - సుధాకర్‌రెడ్డి, జడ్పీటీసీ, కొత్తపల్లి

కడుపునొప్పి తాళలేక యువకుడి ఆత్మహత్య

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

సి.బెళగల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): కడుపునొప్పి తాళలేక ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈఘటన మండలంలోని పోలకల్ గ్రామంలో జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చినట్లు ఎస్ఐ పరమేష్‌నాయక్ తెలిపారు. వివరాలు.. గ్రామంలోని పీహెచ్‌సీ పక్కన శిథిలావస్థలో ఉన్న పాత భవనంలో నుంచి దుర్వాసన వస్తుండటంతో శుక్రవారం వైద్యసిబ్బంది చూడగా ఓ యువకుడి మృతదేహం కనిపించింది. వారు ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించగా నాలుగు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకొని ఉంటాడని అనుమానం వ్యక్తంచేస్తున్నారు.మృతుడు గ్రామానికి చెందిన ఆదెక్క, పెద్దరంగన్న దంపతుల కుమారుడు రామకృష్ణ(36)గా గుర్తించారు. తల్లిని విచారించగా తన కొడుకుకు తరచూ కడుపునొప్పి వచ్చేదని, దీంతో మాత్రలు తెచ్చు కుం టానని నాలుగురోజుల క్రితం వెళ్లినట్లు తెలిపింది. ఇప్పటికీ తిరిగి రాలేదని, ఇలా ఆత్మహత్య చేసుకుంటాడని అనుకోలేదని కన్నీటి పర్యంతమైంది. మృతుడికి భార్య, ముగ్గురు కూతుళ్లు, ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఉపాధి బిల్లులు విడుదల చేయాలి



ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధి కూలీలు

ఓర్వకల్లు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ఉపాధి బిల్లులను తక్షణమే విడుదల చేయాలని వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా సహాయ కార్యదర్శి నాగన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాసులుకు వారు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు, నాగన్న, వెంకటస్వామి మాట్లాడుతూ మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులను విడుదల చేయాలన్నారు. ప్రతి కూలికి పనిముట్లు, పారా, సలికె, గంప ఇవ్వాలన్నారు. 200 రోజులు పనులు, రూ.600లు కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు నెలలుగా ఉపాధి కూలీలకు బిల్లులు ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండిగా వ్యవహరిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో దానమయ్య, ప్రదీప్, సరోజమ్మ, పుల్లయ్య, నాగమ్మ పాల్గొన్నారు.

నగరంలో ఆర్‌ఎల్‌వీడీ కెమెరాలు

కర్నూలు క్రైం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): నగరంలో ఏడు చోట్ల ఆర్‌ఎల్‌వీడీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ తెలిపారు. ఈ ఆర్‌ఎల్‌వీడీ (రెడ్ లైట్ వయోలేషన్ డిటెక్షన్ సిస్టమ్) అమలులో ఉన్నందున సిగ్నల్స్ జంప్ అయ్యేవారి వాహనాల నెంబర్లను వెంటనే కెమెరా ద్వారా స్కానింగ్ చేసి ఆటోమేటిక్ ద్వారా చలానా పడుతుందని తెలిపారు. నంద్యాల చెక్‌పోస్టు, సి.క్యాంపు, ఓల్డ్ కంట్రోల్ రూం, రాజ్‌విహార్, వెంకటరమణ కాలనీలో రెండు, పంప్‌హౌస్ వద్ద ఒకటి ఈ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన ప్రతిసారి చలానా ఆటోమేటిక్ రెట్టింపు అవుతుందని ఆయన తెలిపారు.

జాతీయ సమ్మెను జయప్రదం చేయండి

కర్నూలు న్యూసిటీ, జూన్ 13(ఆంధ్రజ్యోతి): వచ్చే నెల 9న జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ నగర కార్యదర్శి రామాంజనేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం సుర్జీత్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, రవాణ శాఖ కార్యాలయాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదని అన్నారు. సమావేశంలో దూదెకొండ కుమార్, వెంకటేష్, గోపాలక్రిష్ణ, మద్దయ్య పాల్గొన్నారు.

విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: టీడీపీ

కర్నూలు రూరల్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని కర్నూలు మండల టీడీపీ కన్వీనర్ బుర్ర వెంకటేష్ నాయుడు అన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై శుక్రవారం మండల టీడీపీ నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా బుర్ర వెంకటేష్ మాట్లాడుతూ కోడు మూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కేడీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు దూసుక పోతున్నాయని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నాయకులకు దోచుకోవడం దాచుకోవడం తప్ప ఎక్కడా అభివృద్ధి చేయలేదన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రంలో అర్హులైన ప్రతి విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా నగదు డబ్బులు జమ చేశారని తద్వారా సీఎం చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. మహిళలకు త్వరలోనే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు తెలిపారు. డీవీఎంసీ సభ్యులు ఉల్చాల మద్దిలేటి, హెచ్‌డీఎస్ సభ్యుడు కొంతలపాడు రామాంజనేయులు, బి.తాండ్రపాడు సర్పంచు ఆకెపోగు జయన్న, పడిదెంపాడు టీడీపీ నాయకుడు శంకర్ నాయుడు తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు పద్మ పాల్గొన్నారు.

నేడు ఈత పోటీలు

కర్నూలు స్పోర్ట్స్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక స్పోర్ట్స్ స్విమ్మింగ్ పూల్‌లో పాఠశాలల విద్యార్థులకు ఈతల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు కేతఈ జగదీష్ కుమార్ తెలిపారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఈ నెల 23న కర్నూలులో జరిగే ఒలింపిక్ రన్ దినోత్సవం రోజున పతకాలు అందజేచేస్తామని తెలిపారు.

రూరల్ సర్వేయర్‌గా హేమంత్‌కుమార్‌రెడ్డి

కర్నూలు రూరల్ జూన్ 13(ఆంధ్రజ్యోతి): కర్నూలు రూరల్ మండల సర్వేయర్‌గా ఎస్.హేమంత్‌కుమార్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సుధాకర్ కలెక్టరేట్‌లోని ఏడీ కార్యాలయంలో టాస్క్‌ఫోర్స్ సర్వేయర్‌గా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో వెల్దుర్తి మండల సర్వేయ ర్‌గా పనిచేస్తున్న హేమంత్ కుమార్‌రెడ్డిని రూరల్ మండలానికి నియమిం చారు. తహసీల్దార్ వెంకటరమేష్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ శివప్రసాద్‌ల ను హేమంత్ కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

14 మంది పోలీసుల బదిలీ

కర్నూలు క్రైం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాలో 14 మంది పోలీసులను బదిలీ చేస్తూ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఒక ఏఎస్ఐ, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, 11 మంది కానిస్టేబుళ్లను బదిలీ చేస్తూ ఈ ఉత్తర్వులు ఇచ్చారు. గోనెగండ్ల, మాధవరం పోలీస్ స్టేషన్‌లో ముగ్గురు చొప్పున బదిలీ అయ్యారు. ఎమ్మిగనూరు, ఆలూరు, పత్తికొండ, కోసిగి, ఆదోని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒక్కొక్కరి చొప్పున బదిలీ చేశారు.

విద్యార్థులందరికీ తల్లికి వందనం వర్తింపజేయాలి

కర్నూలు ఎడ్యుకేషన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): పాఠశాలలో చదువు తున్న విద్యార్థులందరికీ తల్లికి వందనం వర్తింపజేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సుందరయ్య సర్కిల్‌లో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళన చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్లా, రంగప్ప మాట్లాడుతూ 'తల్లికి వందనం'లో నిబంధనలు విధించడంతో చాలామంది విద్యార్థులు ఈపథకానికి దూరమయ్యారన్నారు.

ఆడిట్ వసూళ్లపై విచారణ జరపాలి

డీఆర్వోకు ఏఐవైఎఫ్ నాయకుల వినతి

కర్నూలు హాస్పిటల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆడిట్ పేరుతో జరుగుతున్న అక్రమ వసూళ్లపై విజిలెన్స్ అధికారులతో కలెక్టర్ విచారణ జరిపించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి కే.శ్రీనివాసులు శుక్రవారం డీఆర్వో వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న మాట్లాడుతూ కర్నూలు డీఎంహెచ్‌వో కార్యాలయంలో అక్రమ వసూళ్లు, అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని ఆరోపించారు. డీఎంహెచ్‌వో ఆఫీసులో జరుగుతున్న అవినీతికి బాధ్యులను గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

● వైద్యఆరోగ్య శాఖ సాధారణ బదిలీల్లో ఏపీ హంస ఆఫీస్ బేరర్ల సర్టిఫికెట్లను అనుమతించవద్దని ఏపీ తెలుగునాడు వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నాగరాజు డీఎంహెచ్‌వోను కలిసి వినతి చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హంస సిఫారసు లేఖలను అనుమతించవద్దన్నారు. దీనిపై డీఎంహెచ్‌వో మాట్లాడుతూ డీహెచ్ నుంచి కార్యాలయానికి మెయిల్ వచ్చిందని, మేము కూడా హంస ఆఫీస్ బేరర్లను అంగీకరించమన్నారు. ఏ యూనియన్ అయినా 9 సంవత్సరాలు ఆఫీస్ బేరర్‌గా సర్వీసు పూర్తి అయిన వారిని తప్పక బదిలీ చేయాలని ఆయన డీఎంహెచ్‌వో దృష్టికి తెచ్చారు. ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు జూమ్ మీటింగ్‌లో ఈ విషయాన్ని తప్పక అమలు చేయాలని ఆదేశించినట్లు డీఎంహెచ్‌వో వివరించారు. కార్యక్రమంలో తెలుగునాడు వైద్య ఉద్యోగుల సంఘం, నంద్యాల, కర్నూలు జిల్లాల అధ్యక్షులు చంద్రశేఖర్ నాయుడు, మాదవరాజు, నంద్యాల జిల్లా కార్యదర్శి మద్దిలేటి, సీనియర్ నాయకులు ప్రకాష్‌రాజ్, నాయకులు రాజు,ప్రసన్న, చిన్న రాముడు, జయకుమార్ పాల్గొన్నారు.



డీఆర్వోకు వినతి పత్రం ఇస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

తూతూ మంత్రంగా మండల సమావేశం

సర్పంచ్‌లు, అధికారులు డుమ్మా

ఓర్వకల్లు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం తూతూ మంత్రం గా కొనసాగింది. ఈ సమావేశానికి సర్పంచులు, అధికారులు గైర్హాజర య్యారు. గైర్హాజరైన అధికారులపై జిల్లా ఉన్నతాధికారులకు ఎంపీడీవో శ్రీనివాసులు కలెక్టర్‌కు నివేదిక పంపనున్నారు. ఈసమావేశానికి ఎంపీపీ తిప్పన్న అధ్యక్షత వహించారు. అధికారులు గత సమావేశంలో చర్చించిన అంశాలు, వాటి పురోగతిపై సమావేశంలో సభ్యులకు వివరించారు. ఎంఈవో ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలన్న లక్ష్యంతో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేసిందన్నారు. తల్లికి వందనం పథకం విద్యార్థుల తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేశామని సభ్యులకు వివరించారు. మీదివేముల ఎంపీటీసీ పద్మనాభరెడ్డి మాట్లాడుతూ తమ గ్రామంలో ఉపాధి పనులు జరగడం లేదన్నారు. లొద్దిపల్లె, మీదివేముల, ఉయ్యాలవాడ, నన్నూరు తదితర గ్రామాల్లో ఇళ్ల ముందు కరెంటు తీగలు వెళ్లాయని, వాటితో ప్రమాదాలు జరుగుతున్నాయనీ, వాటిని తొలగించే చర్యలు తీసుకోవాలని సర్పంచులు, ఎంపీటీసీలు సభాదృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ అధికారి సురేష్‌బాబు మాట్లాడుతూ ఈవిషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ శ్రీనివాసులు నీటి సమస్యపై మాట్లాడుతుండగా.. కన్నమడకల సర్పంచ్ పెద్ద కాశీం తమ గ్రామంలో నీటి సమస్య ఎక్స్‌పెండీచర్ వేయాలని కోరగా.. ఆ విషయంలో ఇంజనీర్లను ప్రశ్నిస్తుండగా.. జడ్పీటీసీ రంగనాథ్‌గౌడు జోక్యం చేసుకోవడంతో టీడీపీ సర్పంచ్ మోహన్ రెడ్డి, జడ్పీటీసీ రంగనాథగౌడు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఎంపీడీవో జోక్యం చేసుకుని సమాధానం ఇవ్వడంతో వాగ్వాదం సర్దుమణిగింది. ఆయా శాఖల అధికారులు పనుల నివేదికలపై సభలో వివరించారు. ఆయా గ్రామాల్లో చేపడు తున్న పనులపై సభలో చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివా సులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ శ్రీనివాసులు, ఏపీవో మద్దేశ్వరమ్మ, ఎంఈవో ఓంకార్ యాదవ్, ఏపీఎం వెంకట్రామిరెడ్డి, సర్పంచులు మోహన రెడ్డి, వెంకటరమన, పెద్దకాశీం, ఎంపీటీసీలు సరోజమ్మ, సోమశేఖర్ రెడ్డి, ఫాకీ రున్నీసా, పద్మనాభరెడ్డి, నాగ శిరీష, నాగిరెడ్డి, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ తిప్పన్న

తల్లికి వందనం.. విద్యార్థులకు వరం



మాట్లాడుతున్న టీడీపీ మండల అధ్యక్షుడు సురేష్

గూడూరు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): తల్లికి వందనం పథకం విద్యార్థులకు వరం లాంటిదని మండల టీడీపీ అధ్యక్షుడు జే.సురేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని కే.నాగులాపురం గ్రామంలో తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు చిత్రపటానికి విద్యార్థులు తల్లులు క్షీరాభిషేకం చేశారు. సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తల్లికి వందనం కింద అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాలు రూ.13వేలు జమ చేశారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయ కులు, కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పని గంటలు పెంచడం దారుణం

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప



ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

కర్నూలు న్యూసిటీ, జూన్ 13(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం కార్మికుల పని గంటలు పెంచడం దారుణమని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప విమర్శించారు. రాత్రిపూట మహిళలు పని చేయాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ఏపీ మహిళా సమాఖ్య, ఏఐటీయూసీ నగర సమితుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మునెప్ప మాట్లాడుతూ పనిగంటలు పెంచడం వల్ల కార్మికులు మరింత శ్రమ దోపిడీకి గురవుతారన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గిడ్డమ్మ, కార్యదర్శి వి.భారతి, వెంకటేష్, రంగనాయకులు, నాగేంద్రమ్మ, సులోచనమ్మ, వెంకటేశ్వరమ్మ, నాగేశమ్మ, రేణుక పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నివాళి



కలెక్టరేట్ వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కర్నూలు కలెక్టరేట్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలానీ బాషా ఆధ్వర్యంలో శుక్రవారం గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాదులో జరిగిన విమాన ప్రమాద సంఘటనలో చనిపోయిన వారికి జిల్లా కాంగ్రెస్ కమి టీ కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అనంతరం జిలానీ బాషా మాట్లా డుతూ అహ్మదాబాదులో టేకాఫ్ అయిన విమానం రెండు నిమిషా లలోనే ఘటన జరగడం చాలా దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్‌బాబు, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరం రత్నం మాదిగ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేంద్ర నాయుడు, ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు బి.బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎన్‌సీ బజారన్న, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుశేన్ పాల్గొన్నారు.

మలేరియా వ్యాధిపై జాగ్రత్త



ర్యాలీ నిర్వహిస్తున్న సర్పంచు, వైద్యాధికారులు

కోడుమూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మలేరియా వ్యాధిపై ప్రజలు జాగ్రత్త వహించాలని జిల్లా సంచార చికిత్స నోడల్ ఆఫీసర్ డాక్టర్ రఘు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచు భాగ్య రత్న ఆధ్వర్యంలో నిర్వహించిన మలేరియా వ్యతిరేక మాసోత్సవం కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎనాఫిలస్ దోమకాటు వలన మలేరియా వ్యాప్తి చెందుతుందన్నారు. కాబట్టి దోమలు ఉత్పత్తి కాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు వహించాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, హెల్త్ సిబ్బంది కమాల్, నరసప్ప, ఉమాబాయి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం: సీపీఐ



మాట్లాడుతున్న కృష్ణ

కోడుమూరు రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): పేద, రైతు, కూలీల సమస్యల పరిష్కారానికి పోరాడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం వర్కూరులో మహాసభ నిర్వహిం చారు. ఇందులో భాగంగా కృష్ణ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ మండల కార్యద ర్శులు రాజు, రాముడు, నాయకులు శేషుకుమార్, రంగస్వామి, కొలాయి రాముడు, రంగడు, గోవిందు, మునిస్వామి పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు

సి.బెళగల్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని పోలకల్లు గ్రామానికి చెందిన గోపాల్ అనే వ్యక్తి సిబెళగల్‌లో తమ పని ముగించుకుని పోలకల్లుకు మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో, బైక్‌ను ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

● రూ.7.42 కోట్లతో అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్
● 27 తీర్మానాలకు స్థాయి సంఘం ఆమోదం
● మేయర్ బీవై రామయ్య

కర్నూలు న్యూసిటీ, జూన్ 13(ఆంధ్రజ్యోతి): నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మేయర్ బీవై రామయ్య తెలిపారు. శుక్రవార నగర పాలక కార్యాలయంలో స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు. మేయర్ అధ్యక్షతన జరిగిన ఈ సమా వేశంలో కమిషనర్ ఎస్.రవీంద్రబాబు, సభ్యులు అధికారులు హాజరయ్యారు. మొత్తం 27 తీర్మానాలు రూ.7.42 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కార్యక్రమంలో సభ్యులు జుబేర్, యూనుస్, విక్రమసింహారెడ్డి, మిద్దె చిట్టెమ్మ, అదనపు కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డా.విశ్వేశ్వరరెడ్డి, ఆర్‌వో జునైద్, అకౌంట్స్ ఆఫీసర్ చుండీ ప్రసాద్, ఇన్‌చార్జి ఎస్ఈ శేషసాయి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేయర్ బీవై రామయ్య

విపత్తుల నిర్వహణపై అవగాహన



ఎన్‌సీసీ కేడెట్లతో డీఎస్పీ సుధాకర్ రెడ్డి

కర్నూలు ఎడ్యుకేషన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): స్థానిక సుంకేసుల రోడ్డులోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్‌సీసీ కేడె ట్లకు విపత్తుల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఏపీఎస్‌డీఆర్ఎఫ్ రెండో బెటాలియన్ ఏపీఎస్పీ కర్నూలు యూనిట్ ఆధ్వర్యంలో కమాండెంట్ దీపికా పాటిల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇన్‌చార్జి డీఎస్పీ సుధాకర్ రెడ్డి ఎన్‌సీసీ విద్యార్థులకు విపత్తులు సంభవిం చినప్పుడు వాటి నివారణకు ఎలా స్పందించాలో డెమో ద్వారా చూపించారు. రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సాయికుమార్, ఎన్‌సీసీ క్యాంపు కమాండెంట్ ప్రసాద్, శశి కుమార్, ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొన్నారు.

అధికారులకు ప్రజలు సహకరించాలి

సి.బెళగల్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండల స్థాయి అధికారులకు ప్రజలు సహకరించాలని తహసీల్దార్ వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం టీడీపీ మాజీ మండల కన్వీనర్ తిమ్మప్ప, విద్యాకమిటీ చైర్మన్లు వెంకటేశ్వర్లు, గోవిందు, రామకృష్ణలు తహసీల్దార్‌ను కలిసి బొకే అందజేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.



తహసీల్దార్‌కు బొకే అందజేస్తున్న టీడీపీ నాయకులు

క్రీడా పోటీలను విజయవంతం చేయండి

కర్నూలు స్పోర్ట్స్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరిగే అంతర్ పాఠశాలల క్రీడా పోటీలను విజయవంతం చేయాలని మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కేఈ ప్లాజా లో క్రీడా సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న జరిగే ఒలింపిక్ పరుగులో ప్రతి ఒక్కరూ పాల్గొన్నాలన్నారు. కేఈ జగదీష్ కుమార్, జి.శ్రీనివాసులు, విజయకుమార్, రుద్రరెడ్డి, ఆరీఫ్ పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

కర్నూలు న్యూసిటీ, జూన్ 13(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు చేయాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి సి.గురుశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఐలమ్మ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ముక్కన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రజకులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, రజక కార్పొరేషన్ నిధులు కేటాయించాలన్నారు.

ప్రమాణ స్వీకారాన్ని జయప్రదం చేయండి



మాట్లాడుతున్న నక్కలమిట్ట శ్రీనివాసులు

కర్నూలు ఎడ్యుకేషన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): నంద్యాలలోని టెక్కె వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈనెల 15న ఉదయం 10 గంటలకు డీసీఎంఎస్ చైర్మన్‌గా ఎన్నికైన వై.నాగేశ్వరరావు యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేంపెంట రాంబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, చైర్మన్లు, ప్రజాప్ర తినిధులంతా హాజరవుతున్నారన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వడ్డె బాలాజీ, ఎండీపీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు శివన్న, అఖిత భారత బెస్త మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పీజీ వెంకటేశ్, జిల్లా పార్లమెంటు అధికార ప్రతినిధి నరసింహులు, కుమ్మరి రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న హెచ్‌ఎం, విద్యాకమిటీ చైర్మన్

సి.బెళగల్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని బురాన్‌దొడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం ప్రధా నోపాధ్యాయుడు మహమ్మద్ హకీమ్, విద్యా కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గూడూరు: పట్టణంలోని జడ్పీ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు విద్యా కమిటీ చైర్మన్ మల్లాపు ఆశీర్వాదం యూనిఫాం, బ్యాగులను శుక్రవారం పంపిణీ చేశారు. టీడీపీ నాయకుడు సృజన్, కౌన్సిలర్ బుడ్డంగలి, తిమ్మోతి, సులేమాన్, చిరంజీవి, శిరీష, వినోద్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంక్షేమమే ఏపీటీఎఫ్ ధ్యేయం

కర్నూలు ఎడ్యుకేషన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సంక్షేమమే ఏపీటీఎఫ్ ధ్యేయమని ఏపీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్య క్షులు జి.హృదయరాజు అన్నారు. స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయంలో శుక్రవారం ఏపీటీఎఫ్ వ్యవస్థాపకుడు మార్పు బాలకృష్ణ జయంతి సందర్భంగా ఏపీటీఎఫ్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇస్మాయిల్, మరియానందం, జిల్లా గౌరవాధ్యక్షులు కమలాకర్ రావు, సుబ్రహ్మణ్యశర్మ, తిమ్మప్ప పాల్గొన్నారు.

తల్లుల ఖాతాల్లో నగదు జమ

● తల్లికి వందనం పథకం అమలుపై హర్షం
● సీఎం చంద్రబాబుకు ప్రజల కృతజ్ఞతలు

ఆస్పరి, జూన్ 13(ఆంధ్రజ్యోతి): సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకంతో పిల్లల తల్లులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కైరుప్పల గ్రామంలో శుక్రవారం సుధాకర్, వీరేషమ్మ దంపతులకు ఉన్న ముగ్గురు బడి పిల్లలకు ఒక్కొక్కరికి రూ.13 వేలు చొప్పున ముగ్గురికి రూ.39 వేలు తమ బ్యాంకు ఖాతాకు జమ అయ్యాయని వీరేషమ్మ తెలిపారు. పదో తరగతి చదువుతున్న విజయ్‌కుమార్, 8వ తరగతి చదువుతున్న గౌతమి, ఆరో తరగతి చదువుతున్న ఉమా అనే బాలికలకు తల్లికి వందనం డబ్బులు జమ అయ్యాయి. ఇలా గ్రామాల్లోని పాఠశాలల్లో చదివే కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.13 వేలు చొప్పున తల్లికి వందనం పథకం వర్తించడంతో విద్యార్థుల తల్లులు ఆనందం వ్యక్తం చేశారు.

ఆలూరు: ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుని తన ముగ్గురు పిల్లలకు తల్లికి వందనం ద్వారా రూ.39 వేలు జమ చేయడం ఆనందంగా ఉందని ఎం.కొట్టాల గ్రామానికి చెందిన హరిత అన్నారు. తన పిల్లలు బాబ్లీ, కృతిక, ఆర్యన్‌కు ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం సంతోషంగా ఉంది. స్కూల్ ఆరంభం కావడంతో పిల్లలకు అనేక అవసరాలు ఉన్నాయని, ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం వేసిన ఈ డబ్బులు ఎంతో ఆసరగా నిలిచాయని అన్నారు. తన భర్త కిరణ్‌బాబు దివ్యాంగుడు. తల్లికి వందనం డబ్బు జమ చేసిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేసుకుం టున్నామన్నారు.



ఎం.కొట్టాల, బొమ్మిరెడ్డిపల్లెలో తల్లికి వందనం అందుకున్న కుటుంబాలు

సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

వెల్దుర్తి: మండలంలో బొమ్మిరెడ్డిపల్లె గ్రామంలో జిల్లా నాయకుడు సుబ్బరాయుడు శుక్రవారం సాయంత్రం 'తల్లికి వందనం' పథకం లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఇంటిలో ఒక్క విద్యార్థికి మాత్రమే పథకం వర్తింపజేసిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలో భాగంగా బడులు తెరిచే సమయానికి ' తల్లికి వందనం' పథకం అమలు చేశారన్నారు. ఇంటిలో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంతమందికి డబ్బులు తల్లుల అకౌంట్‌లో జమ అయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. త్వరలో 'అన్నదాత సుఖీభవ' పథకం కూడా అమలుకు సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఎంకు కృతజ్ఞతలు.. బొమ్మిరెడ్డి గ్రామంలో జాతీయరహదారి-44 బస్టాప్‌లో చిన్న టీ కొట్టు పెట్టుకొని భీమాశేఖర్, స్వర్ణలత జీవనం సాగిస్తున్నారు. వీరికి ముగ్గురు సంతానం. వీరి ముగ్గురు పిల్లలకు 'తల్లికి వందనం' డబ్బులు ఖాతాలో జమ కావడంతో హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

మాట నిలబెట్టుకున్న చంద్రబాబు

క్రిష్ణగిరి: ఇచ్చిన మాటను సీఎం చంద్రబాబు నిలబెట్టుకున్నారని బొంతిరాళ్ల గ్రామానికి చెందిన గోరెంట్ల నాగేంద్ర, సువర్ణల దంపతులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం తమ ముగ్గురు పిల్లలకు రూ. 39వేలు ఖాతాలో జమ కావడం సంతో షంగా ఉందన్నారు. తమ పిల్లల ఉన్నత చదువులకు ఉపయోగించుకుంటామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

జాబితాను సరి చూసుకోండి

మద్దికెర: మండలంలోని సచివాలయాల్లో 'తల్లికి వందనం' జాబితాను నోటీసుబోర్డులో వేశామని డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక గ్రామ సచివాలయంలో ఆయన మాట్లాడారు. జాబితాలో పేరు సరి చూసుకోవాలని, పేర్లు లేని వారు సరి చేయించుకోవాలన్నారు. సంబంధిత కార్యాలయాల్లో సంప్రదించి వివరాలు తెలుసుకోవాలన్నారు.


ఆస్పరి మండలం కైరుప్పలలో తల్లికి వందనం అందుకున్న కుటుంబం

'తల్లికి వందనం' పేదల్లో ఆనందం


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

మద్దికెర, జూన్ 13(ఆంధ్రజ్యోతి): సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులందరికీ 'తల్లికి వందనం' పథకం అమలు చేయడంతో పేదల ముఖాల్లో ఆనందం వ్యక్తమవుతోందని తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు ఈడిగ చంద్రశేఖర్ గౌడ్, జిల్లా సాధికారితకన్వీనర్ ఎస్.లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఒక కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు చదువుకుంటున్నారో వారందరికీ పథకం వర్తింజేసి తల్లి ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు గొడుగు సతీష్ కుమార్, మీసేవా భీమ్‌రాజ్ ఉన్నారు.

అక్రమంగా లేఅవుట్లు వేస్తే చర్యలు

కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు


లేఅవుట్ల రికార్డులను పరిశీలిస్తున్న కుడా చైర్మన్ సోమిశెట్టి

పత్తికొండ, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా అక్రమంగా లేఅవుట్లు వేస్తే చర్యలు తప్పవని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శుక్రవారం పత్తికొండ పట్టణంతో పాటు చిన్నహుల్తి, మండగిరి గ్రామాల పరిధిలో వేసిన వెంచర్లను ఆయన పరిశీలించారు. కుడా అనుమతులు తీసుకుని నిబంధనల ప్రకారమే లేఅవుట్లు వేయాలని, జీ ప్లస్ ఫోర్ బిల్డింగ్‌లు నిర్మించాలన్నా అనుమతులు తప్పనిసరి అన్నారు. అలా నిబంధనలు పాటించకపోతే కూడా తీసుకునే చర్యలకు బాధ్యులవుతారన్నారు. ఆయనతో పాటు డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు సిబ్బంది ఉన్నారు.

గండి పరిశీలన

ఆర్డీవో విచారణ


హంద్రీనీవా కాలువకు గండిపడిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో

పత్తికొండ, జూన్ 13(ఆంధ్రజ్యోతి): హంద్రీనీవా ప్రధాన కాలువ 108.100 వద్ద బుధవారం రాత్రి ఏర్పడ్డ గండి ప్రాంతాన్ని ఆర్డీవో భరత్ నాయక్ శుక్రవారం పరిశీలించారు. హంద్రీనీవా కాలువకు గండి కథనాన్ని 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురించింది. దాంతో హంద్రీనీవా ఏఈ నజీర్‌తో గండికి కారణాలను ఆర్డీవో అడిగి తెలుసుకున్నారు. చిన్నవేణి వంక అక్రమణలు, పూడికతీత అంశాలపై అడిగితెలుసుకున్నారు. గండి కారణంగా హంద్రీనీవా కాలువలైనింగ్ కొట్టుకుపోవడంపై విచారణ చేశారు. నివేదికలను కలెక్టర్‌కు పంపుతున్నట్లు ఆయన ఆంధ్రజ్యోతికి తెలిపారు.

లైనింగ్ పనుల్లో నాణ్యత లోపం: కాంగ్రెస్

పత్తికొండ టౌన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): పత్తికొండ నియోజకవర్గంలో హంద్రీనీవా ప్రధాన కాలువలో జరుగుతున్న లైనింగ్ పనుల్లో నాణ్యత లోపాల కారణంగా కాలువకు గండి పడిందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి క్రాంతి నాయుడు ఆరోపించారు. శుక్రవారం మండల పరిధిలోని పందికోన గ్రామ సమీపాన హంద్రీనీవా ప్రధాన కాలువకు గండిపడిన ప్రాంతాన్ని క్రాంతినాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హంద్రీనీవా ప్రధాన కాలువలో జరు గుతున్న లైనింగ్ పనులపై రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొని ఉందన్నారు. ఈ పనుల్లో తీవ్ర అవినీతి, నాణ్యత లోపాలు ఉన్నట్లు ప్రత్యక్షంగా కనిపిస్తోందన్నారు. 100 ఎంఎం లైనింగ్ నిర్మాణం పనులు చేపట్టామని అంటున్నారే గానీ, ఐరన్‌మిష్ లైనింగ్ లేకుండా కేవలం సిమెంటు, ఇసుక, కంకర మిశ్రమాలతో లైనింగ్ నిర్మాణం పనులు చేపట్టడం వల్ల ఈ దుస్థితి దాపురించిందని విమర్శించారు. ఉన్నతాధికారులు లైనింగ్ పనులపై దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

కళాశాల ప్రారంభంపై నిర్లక్ష్యం తగదు


నిరసన తెలుపుతున్న ఆర్ఏవీఎఫ్ నాయకులు, విద్యార్థులు

ఆదోని అగ్రికల్చర్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆరేకల్లు గ్రామ సమీపంలో మైనార్టీ విద్యార్థుల కోసం నిర్మించిన ఐటీఐ కళాశాలను ప్రారంభం చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ అన్నారు. పట్టణంలోని ఐటీఐ కళాశాల భవనం వద్ద శుక్రవారం విద్యార్థులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వం మైనార్టీ విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించేందుకు రూ.3.91 కోట్లతో ఐటీఐ కళాశాల హాస్టల్ భవనాన్ని నిర్మించింది అన్నారు. భవన పనులు పూర్తయిన గత వైసీపీ ప్రభుత్వం ప్రారంభించడంలో నిర్లక్ష్యం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. నాయకులు నాగేంద్ర, మోహన్ పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఉద్యోగుల రక్తదానం

ఆదోని అగ్రికల్చర్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 70 వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్యాంకు ఉద్యోగులు శుక్రవారం రక్తదానం చేశారు. పట్టణంలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ వద్ద మెగా రక్తదాన శిబిరంలో ఖాతాదారులు ఉద్యోగులు 35 యూనిట్ల రక్తదానాన్ని చేసి మానవత్వాన్ని చాటుకున్నామని బ్రాంచ్ మేనేజర్ ప్రసాద్ రావు, ఎస్‌బీఐ ఎస్‌యూఏసీ రీజినల్ కార్యదర్శి రవికుమార్ అన్నారు. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంకు సేవలే కాకుండా సామాజిక సేవలోనూ ముందుంటామన్నారు. స్టేట్ బ్యాంక్ ఆవిర్భవించి 70 కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజశేఖర్, మల్లేష్, సురేంద్ర, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

కేవైసీ తప్పనిసరి: ఏవో

వెల్దుర్తి టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలు వర్తించాలంటే ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఏవో అక్బర్‌బాషా అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నార్లాపురం గ్రామంలో రైతులకు 50శాతం సబ్సిడీపై పురుగు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20వతేదీలోపు ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రూ.20వేలు మూడు విడతలుగా రైతుల ఖాతాలో జమ అవుతాయన్నారు. ఆయా రైతు సేవా కేంద్రాల్లో ప్రతి ఒక్కరూ ఈకేవైసీ చేయించుకోవాలన్నారు.

నాణ్యమైన భోజనం అందించడమే ధ్యేయం


సన్నబియ్యంతో చేసిన అన్నంను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

తుగ్గలి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించడమే ధ్యేయమని జడ్పీహెచ్ పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ మిద్దె రవికుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జొన్నగిరి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, టీడీపీ నాయకులు బాలన్న, సర్పంచ్ ఓబు లేసు, బలరాముడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు: ఆర్డీవో

పత్తికొండ, జూన్ 13(ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలోని సచివాలయాల్లో శనివారం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని ఆర్డీవో భరత్‌నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 21 రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలకు యోగా గురించి తెలిపేందుకు సచివాలయాల్లో ముందస్తు కార్యకమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే శిక్షణ పొందిన సచివాలయ సిబ్బంది యోగాపై అవగాహన, శిక్షణను ఈకార్యక్రమాలలో అందిస్తారన్నారు.

నేడు జడ్పీ పాఠశాలలో యోగా

మద్దికెర, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో శనివారం ఉదయం 7 గంటలకు యోగా ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ యోగా శిక్షణా తరగతుల్లో భాగంగా యోగాసానాలు వేస్తున్నట్లు వివరించారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరు కావాలన్నారు. అలాగే 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు.

సాగునీరు విడుదల చేయాలి

ఆదోని అగ్రికల్చర్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ముందస్తు వర్షాలు కురుస్తుండడంతో తుంగభద్ర దిగువ కాలువ కింద సాగు చేస్తున్న ఆయకట్టు రైతులకు టీబీ డ్యాం నుంచి ఎల్ఎల్‌సీ కాలువకు సాగునీరు విడుదల చేయాలని తెలుగు రైతు జిల్లా అధికార ప్రతినిధి సాయిబాబా కోరారు. శుక్రవారం కర్నూలులో జలమండలి ఎస్ఈని కలసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ముందస్తు వర్షాలకు డ్యామ్‌లో ఇప్పటికే 25 టీఎంసీల నీరు చేరిందన్నారు. దాని పూర్తి సామర్థ్యం 1005 టీఎంసీలు అయినప్పటికీ గేట్ల మరమ్మతులు కారణంగా 80 టీఎంసీలు నీరు మించి నిలువ చేసుకోకూడదని నీటిపారుదల శాఖ రిటైర్డ్ ఇంజనీర్ ప్రభుత్వ సలహాదారు కన్నయ్య చౌదరి సూచించారన్నారు. ఈనెల 25వ తేదీలోపు దిగువ కాలువకు నీరు వదిలితే ఆయకట్టు కింద పంట సాగు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. దీనివల్ల పంటలు దిగుబడి పెరిగే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి సాగునీరు తాగునీరు కాలువకు వదలాలని కోరమన్నారు.

మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్‌కు సన్మానం

వెల్దుర్తి, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండలంలో పుల్లగుమ్మి గ్రామ సచివాలయంలో పత్తికొండ మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డిని శుక్రవారం పంచాయతీ కార్యదర్శి రహమత్‌బాషా, వీఆర్వో ఎల్లకృష్ణ సిబ్బంది పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం పాటుపడతానని తెలియజేశారు. పంచాయతీ అధికారులు, సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు.

సారా స్థావరాలపై దాడులు

పత్తికొండ, జూన్ 13(ఆంధ్రజ్యోతి): నవోదయం 2.0లో భాగంగా కర్నూలు ఎన్‌ఫోర్స్‌మెంట్, ఈఎస్‌టీఎఫ్‌లతో సంయుక్తంగా పత్తికొండ ఎక్సైజ్ అధికారులు శుక్రవారం నాటుసారా స్థావరాలపై దాడులు చేశారు. ముగ్గురిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు పంపారు. సీఐ స్వర్ణలత తెలిపిన వివరాలమేరకు పత్తికొండ మండలపరిధిలోని జేఎం తండాలో సారా తయారీకి ఉపయోగించే 1150లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి ఇద్దరిపై కేసు నమోదు చేశామన్నారు. అలాగే తుగ్గలి మండల పరిధిలోని లక్ష్మీతండాలో 450లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేసి ఒకరిపై కేసు నమోదు చేశామన్నారు. దాడులలో ఎక్సైజ్‌శాఖ అధికారులు జయరాం నాయుడు, తేజ, సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

ఆదోని రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విరూపాపురం గ్రామానికి చెందిన లలిత (25) చికిత్స పొందుతూ మృతి చెందింది. కుటుంబ కలహాల కారణంగా ఈనెల 1వ తేదిన లలిత విషద్రావణం తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం ఆమె మృతి చెందింది. లలిత తల్లి ఇంద్రజ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తాలుకా ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

● టీడీపీ ఆలూరు ఇన్‌చార్జి వీరభద్రగౌడ్

ఆలూరు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని టీడీపీ ఆలూరు ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. శుక్రవారం ఆలూరు ప్రభుత్వ మెయిన్ స్కూల్‌లో ప్రభుత్వం అందజేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను ఆయన పంపిణీ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. వీరభద్రగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం స్కూళ్లకు, సంక్షేమ హాస్టళ్లకు సన్నబియ్యాన్ని కూడా సరఫరా చేసిందన్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో సమూల మార్పులు తీసుకువచ్చారన్నారు. పాఠశాల ఆవరణలో నిర్మాణ దశలో నిలిచిపోయిన అదనపు భవనాలను పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు ఈరన్న, సావిత్రి, టీడీపీ మండల కన్వీనర్ అశోక్‌యాదవ్, సర్పంచ్ మోహన్‌రాజ్, టీడీపీ నాయకులు నరసప్ప, కొమ్ము రామాంజినేయులు, రాజు, గూళ్యం, రామంజి, గుండయ్య, రాముయాదవ్, రమేష్, బి.రాజు, కిట్టు పాల్గొన్నారు.


ఆలూరులో విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేస్తున్న వీరభద్రగౌడ్

అలాగే సన్నబియ్యంతో చేసిన భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను వినియోగిం చుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోహన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రభుత్వ బడుల్లో అన్ని సౌకర్యాలు

మద్దికెర: ప్రభుత్వ బడుల్లో అన్ని సౌకర్యాలు, వసతులు ఉన్నాయని ఎంఈవో రంగస్వామి అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేశారు.

విద్యార్థిమిత్ర కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

పత్తికొండ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అందజేస్తున్న విద్యార్థి మిత్ర కిట్లను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి అన్నారు. శుక్రవారం పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను విద్యార్థు లకు అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డు హెచ్‌ఎం భ్రమరాంబ, ఉపాధ్యాయులు శాంతిసుధ, భారతి, శైలజ, నిర్మల పాల్గొన్నారు.



మద్దికెర, పత్తికొండలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎంఈవో, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

ఆరేకల్లులో వైద్య పరీక్షలు


రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఆదోని రూరల్, జూన్ 13 ఆంధ్రజ్యోతి): ఆదోని మండలం ఆరేకల్‌లో కర్నూలు మెడికల్ కాలేజీ వైద్యబృందం పర్యటించింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పుష్పలత ఆధ్వర్యంలో వైద్యులు శుక్రవారం ఇంటింటికెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నవంబరు నెల నుంచి తమ హెల్త్ సిబ్బంది ఇంటింటికెళ్లి నాన్ కమ్యూనకబుల్ నిర్వహించారని, ఈ సర్వే నాణ్యతగా నిర్వహించారా? లేదా? అనే కోణంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాము క్వాలిటీ అసెస్మెంట్ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. దాదాపు 120మంది రోగులను పరీక్షించామన్నారు. వైద్యులు డాక్టర్ సునీత, డాక్టర్లు నర్మద, నస్రత్, ఎంపీహెచ్‌వో శ్రీధర్, ఎంఎల్‌హెచ్‌పీ సులోచన, ఏఎన్ఎం నాగవేణి, ఆశాలు పాల్గొన్నారు.

హొళగుంద ఏవోగా వేదానంద బాధ్యతలు

హొళగుంద, జూన్ 13(ఆంధ్రజ్యోతి): హొళగుంద మండల వ్యవసాయ అధికారిగా వేదానంద శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ రైతులకు, సిబ్బందికి అందుబాటులో ఉంటూ అన్ని రకాల సలహాలు, సూచనలు అందించేందుకు కృషి చేస్తామ న్నారు. పెట్టుబడులు తగ్గించి దిగుబడులు పెంచేలా పంటలపై ప్రణాళిక రూపొందించి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూస్తానని చెప్పారు.

పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులే

పత్తికొండ టౌన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే నని సీపీఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్ అన్నారు. శుక్రవారం పత్తికొండ పట్టణంలోని వీకే ఆదినారాయణరెడ్డి నగర్‌లో సీపీఐ శాఖ మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, శాఖ కార్యదర్శి శంకర్, ప్రజా సంఘాల నాయకులు సురేంద్ర, కారన్న, తిమ్మయ్య, కృష్ణ ఉన్నారు.

వేతనాలు ఇవ్వడం లేదు

ఆలూరు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): రెండు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని ఆలూరు మేజర్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు శుక్రవారం ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్‌ను కలిసి విన్నవించారు. ఎనిమిది యేళ్లుగా పనిచేస్తున్న రూ.10 వేలకు మించి వేతనం ఇవ్వడం లేదని, అలాగే ఒక్కరోజు సెలవు పెట్టినా వేతనంలో కటింగ్ చేస్తున్నారని వాపోయారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు

హొళగుంద, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): పేద ప్రజలకు అందాల్సిన బియ్యం పంపిణీలో తూకాల్లో మోసాలకు పాల్పడినా, అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో డీలర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డీలర్లంతా అంకితభావంతో పనిచేయాలన్నారు. సమావేశంలో ఆర్ఐ మహేష్ గౌడ్, వీఆర్వోలు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిని నిర్మూలనకు కృషి చేద్దాం

ఆదోనిఅగ్రికల్చర్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ప్రజల్లో అవగాహనతోనే క్షయ వ్యాధిని నిర్మూలించవచ్చని, ఇందుకోసం కృషి చేద్దామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షెహనాజ్ భాను పిలుపునిచ్చారు. శుక్రవారం హవన్నపేట అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని కూనిమొహల్లా ప్రాంతంలో క్షయ వ్యాధి నిర్మూలన భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ బాబురావు, టీబీహెచ్‌వీ సుబ్బలక్ష్మీ బాయి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలి

ఆదోని అగ్రికల్చర్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలలో పనిచేస్తున్న వర్కర్లకు, మినీ వర్కర్లకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు శారదా, జానకి, గౌసియా కోరారు. శుక్రవారం అర్బన్ ఐసీడీఎస్ కార్యాలయం సూపర్‌డెంట్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రజా సాధికార సర్వేలో అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు ప్రభుత్వ ఉద్యోగులను నమోదు తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

తుగ్గలి, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సర్పంచ్ ఓబులేసు అన్నారు. శుక్రవారం మండలంలోని జొన్నగిరి జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రాజా మోహన్‌రావు, పాఠశాల కమిటీ చైర్మన్ మిద్దె రవికుమార్ యాదవ్‌తో కలిసి మొక్కలు నాటారు. టీడీపీ నాయకులు బాలన్న, బలరాముడు, ఉపాధ్యాయులు లక్ష్మిపతి విశ్వనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో జరిమానా

ఆలూరు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడిపే వారికి ఆలూరు కోర్టు భారీ జరిమానాలు విధించింది. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షల్లో పట్టుబడిన ఐదుగురిపై కేసులు నమోదు చేసి ఆలూరు కోర్టులో హాజరుపరచారు. న్యాయమూర్తి ఒక్కొక్కరికి రూ.10 వేలు జరిమానా విధించినట్లు ఆలూరు ఎస్ఐ మహబూబ్‌బాషా శుక్రవారం తెలిపారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి

పత్తికొండ టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీఆర్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో విచ్చలవిడిగా ప్రైవేటు విద్యాసంస్థలు పుట్టుకువస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వినోద్, సురేష్ పాల్గొన్నారు.

అనుమతి ఉన్న విత్తనాలను విక్రయించాలి

మద్దికెర, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ అనుమతి ఉన్న విత్తనాలనే విక్రయించాలని వ్యవసాయ శాఖ మండల అధికారి రవి ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎరువుల దుకాణాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట వ్యవసాయ సిబ్బంది జాకీర్, ఆనంద్, రైతులు ఉన్నారు.

దేశాయ్ బీసీల పక్షపాతి



మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు

నందవరం, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దేశాయ్ బీసీల పక్షపాతి అని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు అన్నారు. బీసీల పక్షపాతి దేశాయిల కుటుంబం అన్నారు. టీడీపీ పార్టీ ఆవిర్భావం నుంచి దేశాయిలు పార్టీలో ఉన్నారని ఇంత వరకు పార్టీ మారలేదని గుర్తించుకోవాలన్నారు. దేశాయి వర్గం కూడా ఎప్పుడు బీసీలను కించపరచలేదన్నారు. నందవరంలో అన్ని కులాలు, వర్గాలకు దేశాయి చేదోడు వాదోడుగా ఉండి కుటుంబ సభ్యుల్లా చూసుకుంటారన్నారు. దేశాయ్ తన బాధను మాత్రం వ్యక్త పరిచారని దీన్ని రాజకీయం చేస్తూ కొంత మంది నాయకులు పబ్బం గడుపుకోవడం సిగ్గు చేటన్నారు. టీడీపీలో ఒడిదుడుకులు, కోపతాపాలు ఉంటాయని దీన్ని అర్థం చేసుకోవాలన్నారు చిచ్చు పెట్టే మాటలు మాట్లాడం సరైన పద్ధతి కాదన్నారు. సమావేశంలో వివిధ కులసంఘాల నాయకులు తెలుగు ఈరన్న, బోయ సుధానంద, మోహన్, చాకలి శ్రీనివాసులు, వలిసాబ్, చాంద్‌బాష, హరాసేని, సుభాన్, దావీదు, నరసింహులు, పృధ్వీ రాజ్ పాల్గొన్నారు.

నందవరం మాజీ ఎంపీపీ మృతి



అనుమంతమ్మ (ఫైల్)

నందవరం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): శతాధిక వృద్ధురాలు, మాజీ ఎంపీపీ అనుమంతమ్మ (100) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. టీడీపీ తరపున 2001 ఎంపీపీగా అనుమంతమ్మ, జెడ్పీటీసీగా అమె తనయుడు ముగతి ఈరన్నగౌడు ఒకేసారి ఎన్నికల్లో పోటీ చేసి నందవరం ఎంపీపీ అనుమంతమ్మ, జెడ్పీటీసీగా ఈరన్నగౌడులు అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. 2006 వరకు అమె ప్రజలకు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశారు. పనికి అహార పథకం కింద అధికంగా నిధులు తెచ్చి గ్రామాల్లోని రోడ్లును పునరుద్ధరించారు. అమెకు ముగ్గురు కుమారుల్లో ఇద్దరు మృతి చెందగా టీడీపీలో బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఈరన్నగౌడు ఉన్నారు. అమె మృతికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు ప్యాలకుర్తి తిక్కారెడ్డి, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులు ప్యాలకుర్తి శ్రీనివాసరెడ్డి, అప్నాబజార్ శేఖర్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దేశాయ్ మాదవరావు, తెలంగాణా గద్వాల మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీధర్‌గౌడు, టీడీపీ నాయకులు రైస్‌మిల్ నారాయణరెడ్డి, మిఠాయి నరసింహులు, రామదాసుగౌడు, వెంకట్రామిరెడ్డి, కాశీంవలీ, దర్మాపురం గోపాల్, గురురాజరావు, కర్నూలు వీరేష్‌గౌడు, సోమలగూడురు చంద్ర, భార్గవ్‌యాదవ్, నాగలదిన్నె జబ్బార్, వహబ్, టీ ఈరన్న తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

ప్రత్యేక పాఠశాల తనిఖీ



రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు గోవింద్

ఎమ్మిగనూరు టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ప్రత్యేక అవసరాల పాఠశాలను ప్రధానోపాధ్యాయులు గోవిందు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల పాఠశాల పిల్లల తరగతులు రిజిష్టర్‌లను తనిఖీ చేశారు .వారికి పెట్టే మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. పిల్లల మానసిక పరిస్థితి గురించి ప్రత్యేక తరగతి కేంద్రం ఐఈఆర్‌టిఎస్ బాబు, సుబ్రమణ్యంను అడిగి తెలుసుకున్నారు. వారితో మాట్లాడుతూ పిల్లల సంరక్షణ ముఖ్యమని వారిని జాగ్రత్తగా చూసుకోవాలని ఎట్టి పరిస్థితులలో పాఠశాల సమయంలో కాని ఇంటికి వెళ్ళె సమయంలో ఒంటరిగా బయటకు పంపకూడదు అని అన్నారు. కేంద్రంలోని ప్రతి పిల్లవాడికి న్యాయం జరగాలని సూచించారు.

ఆలయ భూముల వేలం



గురుజాలలో వేలం పాట నిర్వహిస్తున్న అధికారి

నందవరం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని గురుజాల రామలింగేశ్వర స్వామి ఆలయ భూములకు శుక్రవారం ఈవో రామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో రైతుల వేలంలో పాల్గొన్నారు. ఆలయానికి సంబంధించిన 94 ఎకరాల 26 సెంట్లును రైతులు అనుమంతు, యల్లయ్య, రాముడు, జయరాముడు, ఈశ్వరరెడ్డి, పరమేష్ పాల్గొని వేలంలో రూ 8లక్షల 69 వేలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి సాయి, ఆచారి, నాయకులు శివారెడ్డి, నరసింహరెడ్డి, రాజారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, అయ్యపురెడ్డి పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య

ఎమ్మిగనూరు రూరల్, జూన్13(ఆంధ్రజ్యోతి): ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం కొటేకల్లు గ్రామంలో జరిగింది. ఎమ్మిగనూరు రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన రాజేశ్వరి(20)కి అదే గ్రామానికి చెందిన హనుమంతు అనే వ్యక్తితో రెండు నెలల క్రితం వివాహం జరిగింది. ఏరువాక పౌర్ణమి ఉండడంతో రాజేశ్వరి పుట్టింటికి వచ్చింది. పండగ పూర్తయిన తర్వాత అత్తవారి ఇంటికి వెళ్లడం ఇష్టంలేకపోవడంతో శుక్రవారం ఉదయం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. దీన్ని గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందజేయడంతో రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదకరంగా మోరు

• ఇబ్బందులు పడుతున్న వాహనదారులు • పట్టించుకోని అధికారులు



మోరుపై ప్రమాదకరంగా ఉన్న బండరాళ్లు

ఎమ్మిగనూరు టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గాంధీనగర్ మెయిన్ రోడ్డు గుంతలమయంగా మారింది. ఏన్నో సంవత్సరాల కింద వేసిన రోడ్డు ఇప్పుడు అ రోడ్డులో అడుగడుగునా గుంతలు ఉన్నాయి. ఈ మధ్య గాంధీనగర్ రోడ్డు కూడా కమర్షియల్‌గా మారడంతో వాహనాల రాకపోకలు ఎక్కువ అయ్యాయి. అ రోడ్డులో మురుగు నీటి కాలువ సంబంధించిన మోరు పగిలిపోయి పెద్ద గుంతగా ఏర్పడడం వల్ల మున్సిపల్ అధికారులు అ గుంతపైన పెద్ద పెద్ద బండలు పెట్టి నిర్లక్ష్యంగా వదిలేశారు రెండు నెలల క్రితం మునిసిపల్ అధికారులు గుంతపైన పెద్ద పెద్ద కాడ బండలు బండలు వేసి వదిలేశారు.ప్రస్తుతం మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ సమ్మెలో ఉండడం వలన వీధి దీపాలు వెలగడం లేదు ఈ సమయంలో ఇంకా ప్రమాదాలు అధికంగా జరిగే ఆవకాశం ఉందని కాలనీ వాసులు వాపోతున్నారు. మున్సిపల్‌అధికారులు వెంటనే స్పందించి బండలు తొలగించి మోరు మరమ్మత్తులు చెపట్టి రోడ్డు వేయాల్సిందిగా కాలనీవాసులు కొరుతున్నారు.

పట్టించుకోవడంలేదు



మా ఇంటి ముందు కాలువ మోరు పగిలి గుంత పడి నెలలు కావస్తోంది. రెండు నెలలు కింద మున్సిపల్ అధికారులు వచ్చి గుంతపడిన దానిపై పెద్ద బండలు పెట్టి వదిలేశారు. ఇంత వరకు ఇక్కడ తిరిగి చూసింది లేదు, పైగా ఈ మధ్య ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. పిల్లలు సైకిల్ తోక్కుతూ కింద పడ్డారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు చర్యలు చేపట్టాలి. మున్సిపల్ అధికారులు సకాలంలో స్పందించాలి.

ఉదయ్, కాలనీవాసి

బండలు వేసి వదిలేశారు



కాలువ మోరు పగలడం వలన గుంత బాగా పెద్దగా ఏర్పడింది. గత రెండు నెలల కింద బండలు వేసి వదిలేశారు. దాని వల్ల వాహన రాకపో కలకు చాలా ఇబ్బంది కలుగుతుంది. ఈ రోడ్డు వేసి చాలా సంవత్సరాలు అవడం వలన గుంతలు ఏర్పడ్డాయి. మోరును త్వరగతిన మరమ్మతులు చేపట్టి రోడ్డు కూడా వేయాలని మునిసిపల్ అధికారులను కొరారు.

లక్ష్మణ్ , కాలనీవాసి

చెట్నహళ్లి శ్మశానంపై ఇరువర్గాల మధ్య చర్చలు

● ఇరువర్గాల సమస్యను పరిష్కరిస్తాం
● ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

మంత్రాలయం, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం మండలంలోని చెట్నహళ్లి గ్రామంలో దళితులు, బీసీ వర్గాల మధ్య శ్మశాన స్థళం రోజురోజుకు వివాదం ముదురుతుండటంతో శుక్రవారం రాత్రి ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్రబాబు, తహసీల్దార్ ఎస్.రవి, సీఐ రామాంజులు, ఎస్ఐ శివాంజల్ ఇరువర్గాల ప్రజలతో చర్చలు జరిపారు. దాదాపు శుక్రవారం రాత్రి రెండన్నర గంటల పాటు ఒక వర్గంతో ఒకసారి, మరో వర్గంతో ఒకసారి విడతల వారిగా చర్చలు జరిపారు. 113 సర్వే.నెంబరులో జగనన్న ప్లాట్ల వద్దనే అంత్యక్రియలు చేస్తామని బీసీ వర్గాలు పట్టుబడుతుండగా.. గ్రామంలో 126 సర్వే.నెంబరులోని 3.54 ఎకరాల శ్మశానంలో అంత్యక్రియలు చేసుకోవాలని దళితులు పట్టుబట్టారు. దీంతో ఇరువర్గాలను శాంతింపజేసి దళితులు నిర్మాణానికి చేపట్టిన జగనన్న కాలనీకి కంచె ఏర్పాటు చేసి అన్ని కులాలు కొంత స్థలాన్ని తాత్కాళికంగా పూడ్చుకునేందుకు పరిష్కార దిశగా చర్చలు జరిపారు. నది ఒడ్డున శ్మశానికి వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు రూ.45 లక్షలు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. అయితే.. నది ఒడ్డు వరకు రోడ్డు వేసినా మాకు అక్కడ వద్దు.. 113 సర్వేలోనే అంత్యక్రియలు జరుపుతామని బీసీ వర్గాలు పట్టుబట్టడంతో అధికారులు అర్థాంతరంగా సమావేశాన్ని చర్చలు ముగించి వెళ్లిపోయారు. మరో రెండు రోజుల్లో గ్రామానికి వచ్చి కంచె ఏర్పాటు చేస్తామని, ఎవరైనా అడ్డుకుంటే ఇరువర్గాలపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించి వెళ్లారు. రోజురోజుకు శ్మశాన స్థలం వివాదం ముదరడం రెవెన్యూ పోలీసు అధికారులకు తలనొప్పిగా మారింది.

కళ్లకు గంతలతో నిరసన



కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు

ఎమ్మిగనూరు టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు, న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నారాయణ డిమాండ్ చేశారు. రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు 38వ రోజు సమ్మె కొనసాగించారు. కార్యాలయం ఎదుట కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు కార్మికులు నిరసనకు కూర్చోని ప్రజలకు తాగునీరు మా కంట కన్నీరు, ప్రజలకు వెలుగులు మా జీవితాలలో చీకట్లు అంటూ నినాదాలు చేస్తూ తమ నిరసన తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశులు, నరసింహులు, కేసన్న, రాజేంద్ర, నరసప్ప, విజయ్‌కుమార్, శ్రీరాములు, పంపాపతి, సాయి, విజయ్, భాషా ,ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ల్యాబ్ తనిఖీ



యాపిల్ ల్యాబ్‌ను తనిఖీ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

ఎమ్మిగనూరు టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని యాపిల్ డయాగోస్టిటిక్ సెంటర్‌ను డిప్యూటీ డీఎంహెచ్‌వో సత్యవతి ఆకస్మిక తనిఖీ చేశారు. మే 24వ తేదిన డిస్ట్రిక్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ టీం అధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సమీపాన ఉన్న ఈ ల్యాబ్‌ను తనిఖీ చేశామని తెలిపారు.ఆ సమయంలో నిర్వహణకు సంబంధించిన సరైన పత్రాలు చూపించనందు వల్ల ల్యాబ్‌కు నోటీసులు జారీ చేశామని అన్నారు. దానిపై విచారణలో భాగంగా మరోసారి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించగా ట్రేడ్ లైసెన్స్, పేథాలజీ సర్టిఫికెట్, బయోమెడికల్ రిజిస్టర్ సర్టిఫికెట్‌లు నిర్వహణ యజమాని చూపించారన్నారు. డిస్ట్రిక్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ టీం అధ్వర్యంలో తనిఖీలు జరుగుతాయని కావున నిర్వహకులు సంబధిత డాక్యుమెంట్‌లు ఉంచుకొవాలని, లేని వారు దరఖాస్తు చేసుకోవాలని సత్యవతి తెలిపారు.

టీడీపీ నాయకుడికి వైసీపీ నాయకుల పరామర్శ

నందవరం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): నందవరం టీడీపీ నాయకుడు నల్లారెడ్డిని శుక్రవారం వైసీపీ మండల పార్టీ కన్వీనర్ శివారెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లతో ఆయన ఆరోగ్యం మెరుగుపడేలా చూడాలని కోరారు. కుటుంబానికి మనోధైర్యం ఇచ్చారు. తమ కుటుంబానికి అండగా ఉంటానన్నారు. రమేశప్పగౌడు, ఏల్లారెడ్డి పాల్గొన్నారు.

కోతులతో భక్తులు బెంబేలు



భక్తుల మధ్య కోతుల సంచారం

మంత్రాలయం, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు కోతుల బెడద తప్పడం లేదు. మఠం ప్రాంగణంలో ప్రదక్షిణలు చేసే సమయంలో పండ్లు, వాటర్ బాటిళ్లు, ప్రసాదాలు, తినుబండారాలు, బ్యాగ్‌లను తీసుకెళ్తుండటంతో భక్తులు బెంబేలెత్తిపోతున్నారు. పూజా సమయంలో పూజకు ఏర్పాటు చేసిన పండ్లు, ఫలహారాలను కూడా తీసుకెళ్తున్నాయి. చిన్నపిల్లల వద్ద ఉన్న తినుబండారాలను భయపెట్టి లాక్కెళ్తున్నాయి. శ్రీమఠం ప్రాంగణంలో కోతల బెడద అధికం కావడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. కోతుల బెడదను తప్పించేందుకు సెక్యూరిటీ గార్డులు, మఠం సిబ్బంది కట్టెలతో అదుపుచేస్తున్నా కూడా భక్తులపైకి దాడికి యత్నిస్తున్నాయి. కోతుల నుంచి భద్రత కల్పించాలని భక్తులు కోరుతున్నారు. ఈవిషయంపై మఠం మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావును వివరణ కోరగా ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి కోతులను పట్టే నిపుణులతో పట్టించి అడవిలో వదిలేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో కోతుల నివారణకు ఇదే ప్రణాళిక ద్వారా తరలించామని తెలిపారు.

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి



మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి అనీఫ్

ఎమ్మిగనూరు టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ పథకాలను అమలు చేయకుండా జాప్యం చేస్తున్నారని ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి అనీఫ్, రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఎసేపులు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్యాలయంలో కిష్టప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అధికారం చెపట్టి సంవత్సరం అయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం సంబరాలు చేసుకుంటూ ప్రజలకు అన్ని సౌకర్యాలు చేశామని గొప్పలు చెప్పుకుంటుంది అన్నారు. ఇచ్చిన హామీలు అమలు పరచకుంటేరైతులు, విద్యార్థులతో ఐక్యంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాజు, జయన్న, దావీదు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ధర్మాన్ని ఆచరించాలి

ఎమ్మిగనూరు,జూన్ 13(ఆంధ్రజ్యోతి): వ్యక్తి వికాసం సమాజం మీద, సమాజాభ్యుదయం వ్యక్తి మీద పరస్పరం ఆధారపడి ఉన్నాయని దీంతో ప్రతి ఒక్కరు ధర్మాన్ని ఆచరించాలని తిరుమల తిరుపతి దేవస్థానముల హిందు ధర్మప్రచార పరిషత్ జిల్లా శాఖ నిర్వాహకులు డా. మల్లు వెంకటరెడ్డి అన్నారు. తితిదే ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో టీ చల్లాకూలూరు గ్రామంలోని శివాలయంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమాలు శుక్రవారం ముగిశాయి. సర్పంచ్ మూలింటి శాంతమ్మ, మాదవస్వామి, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, భజన మండలి అధ్యక్షులు నల్లన్న, హర్మోనిస్టు నారాయణ దాసు, నరసప్ప, పెద్దయ్య స్వామి, అర్చకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామగ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలి

పెద్దకడుబూరు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): జూలై 7న ఎమ్మార్పీఎస్ జెండా గ్రామ గ్రామాన ఎగరవేయాలని ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి బండారి హనుమంతు ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ప్రతాప్ కూమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశంను మండల నాయకులు యువరాజు, సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆశయాలను నేరవేర్చాలని ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సమాజంలో నేటికి ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల లేవని వాటి సాధన కోసం భవిష్యత్తులో మాదిగలు ముందుకు వచ్చి ఆయన ఆశయాలను నెరవేర్చాడానికి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామా గ్రామాన ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గంతో పాటు, దండోరా జెండా ఆవిష్కరణ చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోగ్గుల నరసన్న, ఏలియా, శౌరిరాజు, నరసన్న, రాజన్న, మోషి పాల్గొన్నారు.

18న శ్రీమఠంలో యోగాంధ్ర



మఠం మేనేజర్‌తో మాట్లాడుతున్న జిల్లా టూరిజం అధికారి విజయ, తహసీల్దార్, ఎంపీడీవోలు

మంత్రాలయం, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): శ్రీమఠంలో ఈ నెల 18న యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణపై జిల్లా టూరిజం అధికారి పి.విజయ, తహసీల్దార్ ఎస్.రవి, ఎంపీడీవో నూర్జహాన్ ప్రత్యేక సమావేశమయ్యారు. శుక్రవారం మఠం మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావుతో ఈ నెల 18న యోగాంధ్ర ఏర్పాట్లను పరిశీలించారు. యోగీంధ్ర కల్యాణ మండపంలో శ్రీమఠం మహాముఖద్వారం ముందు యోగా గురువుల ఆధ్వర్యంలో యోగాసనాలు చేసేందుకు అనుకూలమైన స్థలం, డ్రస్ కోడ్ వంటి ఏర్పాట్లను సమీక్షించారు. మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యోగాంధ్ర విజయానికి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఈ యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ పాల్గొంటారని తెలిపారు. టూరిజం అధికారి విజయ రాఘవేంద్రస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో భీమన్నగౌడు, గ్రామ కార్యదర్శి ఇస్రత్ బాషా పాల్గొన్నారు.

● హెచ్‌ఎంలు, అంగన్‌వాడీ, పీడీలతో ప్రత్యేక సమావేశం

మంత్రాలయం మండలంలో యోగాంధ్ర విజయవంతం పై రిజిస్ట్రేషన్ చేసుకున్న వారందరినీ తీసుకురావడంలో నిర్లక్ష్యం వహించవద్దని ఎంఈవోలు మైనుద్దీన్, రాగన్న, ఫిజికల్ డైరెక్టర్లు బసవరాజు, సూరజ్, శ్రీకృష్ణ పరబ్రహ్మ, కళ్యాణ్‌లు తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో సమావేశ భవనంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఫిజికల్ డైరెక్టర్లు ప్రైవేటు పాఠశాలల హెచ్‌ఎంలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెల 18న చేపట్టాల్సిన ఏర్పాట్లు, గ్రామాల నుంచి తీసుకువచ్చే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎవరూ నిర్లక్ష్యం చేసినా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం యోగాసనాలు పై శిక్షణ ఇచ్చారు.కార్యక్రమంలో హెచ్‌ఎంలు అంపయ్య, నారాయణ, పరిమళ జ్యోతి, చంద్రశేఖర్, రాఘవేంద్ర, శాంతి, భాగ్యమ్మ, ధనులక్ష్మి, గురురాజు, ఆనంద్ పాల్గొన్నారు.

మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి

ఎమ్మిగనూరు,జూన్ 13 (ఆంధ్రజ్యోతి): దేశంలో రోజు రోజుకు పెరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యలు నిరోధించేందుకు ప్రత్యేక మహిళా రాజ్యాంగాన్ని తీసుకురావాలని నందవరం గ్రామానికి చెందిన యువ సామాజిక కార్యకర్త వినోద్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన ఇటీవల కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును కలిసి మహిళలపై జరుగుతున్న దాడులు.. వాటి నిరోధానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. అలాగే మహిళా రాజ్యాంగం అమలు చేస్తే దేశంలో మహిళలకు పూర్తి రక్షణ ఉంటుందని, అలాగే అన్ని రకాల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. మహిళా రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు భారతరాజ్యాంగంలో 23వ భాగంగా చేర్చేందుకు పార్లమెంటులో కృషి చేయాలని ఎంపీని కోరినట్లు తెలిపారు.

జీడీపీకి చేరిన వరద



జీడీపీలో ఉన్న వరద నీరు

గోనెగండ్ల, జూన్ 13(ఆంధ్రజ్యోతి): గాజులదిన్నె ప్రాజెక్టుకు గురువారం తెల్లవారుజామున కురిన వర్షం కారణంగా ప్రాజెక్టుకు కొద్దిపాటి వరద నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టులో 373.37 అడుగుల నీరు ఉంది. రెండు రోజులుగా ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలైన మద్దికేర, తుగ్గలి, పత్తికొండ, జొన్నగిరి తదితర ప్రాంతాలలో అడపాదడపా వర్షాలు కురియడంతో ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరింది. అలాగే ఆస్పరి, ఆదోని ప్రాంతాలలో కూడా వర్షం కురియడంతో మల్లెలవంక ద్వార కూడా ప్రాజెక్టు కు వదర నీరు చేరింది. ఇక దీంతో ప్రాజెక్టులో 1.1 టీఎంసీ నీరు పైగా నే ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నారు. దాదాపు 600 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు ను చేరినట్లు తెలుస్తుంది. ఇక ప్రాజెక్టు కింద ఉన్న తాగునీటి పథకాలకు నీటి ఇబ్బందిలేనట్లేనని తెలుస్తోంది

రేపు శ్రీమఠం ఆసుపత్రిలో వైద్య శిబిరం

మంత్రాలయం, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం సుజీంద్ర ఆరోగ్య శాలలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు మఠం మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషీ, సురేష్ కోనాపూర్‌లు తెలిపారు. కర్నూలు చెందిన డా.రాజేంద్రప్రసాద్ గ్యాస్ట్రాలిజిస్టు సమస్యలు, కాలేయం, ప్రేగుల సంబంధించి వంటి రోగులను పరిశీలించి ఉచితంగా మందులు అందజేస్తారనీ తెలిపారు. మంత్రాలయం మండలంలోని భక్తులతో పాటు ఆయా గ్రామాలకు చెందిన వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అసిడిటి, గ్యాస్‌ట్రబుల్, మలబద్ధకం, మలద్వారం ద్వారా రక్తం పడుట, పచ్చకామర్లు, పిత్తాశయంలో రాళ్లు, ప్యాంక్రియాటైటిస్, మొలల వ్యాధులు, పేగు పూత వ్యాధి వంటి వ్యాధులను ప్రముఖ వైద్యులు రాజేంద్రప్రసాద్ పర్యవేక్షిస్తారన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి



విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న హెచ్‌ఎం వెంకటరెడ్డి, టీడీపీ నాయకులు

కోసిగి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యార్థుల బంగారు భవిష్యత్తు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని డి.బెళగల్ టీడీపీ నాయ కులు, చైర్మన్ తిక్కప్ప, టీడీపీ నాయకులు రామయ్య, ప్రభాకర్ రెడ్డి, సోల్మాన్‌రాజులు అన్నారు. శుక్రవారం డి.బెళగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో సన్నబి య్యాన్ని చూపిస్తూ విద్యార్థులందరూ బడిలోనే మధ్యాహ్న భోజనం చేయాలని తెలిపారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యాపథకం కిట్లను విద్యార్థులకు అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సూర్యకాంత్ రెడ్డి, బసవ లింగప్ప, హుశేనీ, వీరనాగప్ప, హంపయ్య, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.